
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY



గుంటూరు
జిల్లా వార్తలు

శుక్రవారం 10 మే 2024



ఇటీవల ఈపూరులో టీడీపీ కార్యకర్తకు చెందిన కారు తగులబెట్టిన వైసీపీ శ్రేణులు

బరితెగిస్తున్నారు..

- యథేచ్ఛగా దాడులు, దౌర్జన్యాలు
- అసహనంతో తెగబడుతున్న వైసీపీ
- పోలింగ్ సమీపిస్తోన్నా ఆగని అరాచకాలు



గురజాల ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న లక్ష్మీనారాయణ

(నరసరావుపేట - ఆంధ్రజ్యోతి/ గురజాలటౌన్)

పోలింగ్ సమయం సమీపిస్తోంది. ప్రచారాలకు కేవలం రెండు రోజులే గడువు. నామినేషన్ల ఘట్టం ముగిసిన తర్వాత ఆయా నియోజకవర్గాల్లో వైసీపీ పరిస్థితి మరింత దిగజారింది. ఓ వైపు ప్రజల్లో కానరాని స్పందన, మరో వైపు ద్వితీయశ్రేణి నేతలు టీడీపీ బాట పడుతుండటంతో వైసీపీ అభ్యర్థుల్లో అసహనం పతాక స్థాయికి చేరింది. దీంతో టీడీపీ శ్రేణుల మీద దాడులకు తెగబడుతున్నారు. సామాజిక వర్గాలను కించపరిచే విధంగా దుర్భాషలాడుతున్నారు. పలు చోట్ల దుశ్చర్యలకు కూడా బరితెగిస్తున్నారు. దాడులు, దౌర్జనాలు, అరాచకాలతో అటు కూటమి శ్రేణుల్లో, ఇటు ఓటర్లలో భయాందోళలు సృష్టించాలన్న కుట్రలో భాగంగానే గత కొన్ని రోజులుగా జరుగుతున్న ఘటనలన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. భారీగా పోలీసులు, కేంద్ర బలగాలు మోహరించినా.. పోలీసు అధికారులు హెచ్చరికలు చేస్తున్నా వారం రోజుల నుంచి జిల్లాలో దాడుల పరంపర పెరిగిపోయింది. రెండు రోజుల్లోనే పల్నాడు జిల్లాలో దాదాపు పది సంఘటనలు నమోదయ్యాయి. పలు నియోజకవర్గాల్లో హోం ఓటింగ్ సమయంలో అధికారుల సమక్షంలోనే వైసీపీ మూకలు బరితెగించాయి. ముపాళ్ల మండలం మాదల, వెల్దుర్తి మండలం శిరిగిరిపాడులో జరిగిన ఘర్షణల్లో టీడీపీ వర్గీయులు పలువురు గాయపడ్డారు. పోస్టల్ బ్యాలెట్, హోం ఓటింగ్‌ల్లోనే పెద్దఎత్తున ఘర్షణలు జరగడంతో సోమవారం జరిగే అసలు పోలింగ్ రోజు పరిస్థితులు ఎలా ఉంటాయోనన్న ఆందోళనలో ఓటర్లున్నారు.

కోడ్ వచ్చినప్పటి నుంచి..

ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన తర్వాత జిల్లాలోని దాదాపు అన్ని నియోజకవర్గాల్లో దాడులు, ఘర్షణలు జరిగాయి. టీడీపీ ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్న నాయకులు, అభిమానులే లక్ష్యంగా వైసీపీ మూకలు దాడులకు తెగబడుతున్నాయి. వైసీపీ వ్యూహాత్మకంగా దాడులకు తెగబడుతున్నదన్న ఆరోపణలున్నాయి. పోలింగ్ రోజున పోలింగ్ బూత్‌లను స్వాధీనం చేసుకుని ఏకపక్షంగా ఎన్నికల నిర్వహించుకోవాలని వైసీపీ అభ్యర్థులు పలుచోట్ల ప్రయత్నాలు చేస్తున్నారన్న ఆరోపణలున్నాయి. ముందస్తుగా దాడులతో భయపెడితే పోలింగ్ రోజున టీడీపీ సానుభూతిపరులను ఓటింగ్‌కు రాకుండా అడ్డుకోవచ్చన్న వ్యూహంలో భాగమే జరుగుతున్న దాడులు అన్న వాదన ఉంది.

తీరు మారని పోలీసులు

అధికార పార్టీకి అండగా ఉన్న పోలీసు అధికారులను మార్చినా కిందిస్థాయి అధికారుల్లో మార్పు కనిపించడం లేదని తాజా ఘటనలే నిదర్శనం. నియోజకవర్గ స్థాయిలో పోలీస్ అధికారులు తీరు మార్చుకోలేదన్న విమర్శలున్నాయి. ఇంకా పలు ప్రాంతాల్లో పోలీసులు వైసీపీకే కొమ్ముకాస్తున్నారన్న ఆరోపణలున్నాయి. దీంతోనే వైసీపీ మూకలు బరితెగిస్తున్నాయన్న విమర్శలున్నాయి. పోలీసు అధికారులు సరైన రీతీలో చర్యలు తీసుకోకుండా వైసీపీ నేతలకు అండగా ఉండటం వల్లే దాడుల పరంపర కొనసాగుతున్నందన్న ఆరోపణలున్నాయి. నియోజకవర్గ స్థాయిలో పోలీస్ అధికారులు చిత్తశుద్ధితో పని చేయకపోతే ప్రశాంత ఎన్నికలు అనుమానమేనని చెప్పవచ్చు. ఎస్పీ బిందుమాధవ్ ప్రశాంత ఎన్నికలకు చర్యలు తీసుకుంటున్నా నియోజకవర్గ స్థాయి అధికారులు నీరుగారుస్తున్నారన్న విమర్శలున్నాయి.

తాజాగా చర్లగుడిపాడులో..

చర్లగుడిపాడుకి చెందిన టీడీపీ కార్యకర్త పోట్ల లక్ష్మీనారాయణ కూటమి అభ్యర్థుల గెలుపే ధ్యేయంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. దీంతో వైసీపీ నేతలు లక్ష్మీనారాయణపై కక్ష కట్టారు. లక్ష్మీనారాయణ ఇంటి ముందు ఉన్న రైసు మిల్లు వద్ద బుధవారం రాత్రి వరకు వైసీపీ మూకలు మద్యం తాగుతూ ఈలలు, గోలలు, కేకలు వేస్తూ కవ్వింపునకు దిగారు. అర్ధరాత్రి ఒంటిగంట దాటుతున్నా వారి ఆగడాలు ఆగక పోవడంతో విసిగిపోయిన లక్ష్మీనారాయణ వారి వద్దకు వెళ్లి మా ఇంటి ఎదురుగా ఎందుకు ఇలా చేస్తున్నారని మందలించే ప్రయత్నం చేశారు. వెంటనే తమతో తెచ్చుకున్న ఇనుపరాడ్లతో లక్ష్మీనారాయణ తలపై మోదారు. గమనించిన బంధువులు అక్కడకు చేరుకుంటుండగా వైసీపీ మూకలు పరారయ్యాయి. తీవ్రంగా గాయపడిన లక్ష్మీనారాయణను గురజాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం నరసరావుపేటకు తరలించారు. దాడికి సంబంధించి కావూరి అంజిబాబు, బండారు అలేఖ్య, వేముల కృష్ణారావు, పేరయ్యలపై బాధిత కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు.

కవ్వించి.. దాడి..

పల్నాడు ప్రాంతంలో టీడీపీ శ్రేణులను కవ్వించి ఆ తర్వాత వారిపై దాడి చేసి ఆ ప్రాంత ప్రజల్లో వైసీపీ భయాందోనలను సృష్టిస్తోంది. మంగళవారం రాత్రి వెల్దుర్తి మండలం బైదలో ఇలాగే జరగ్గా తాజాగా గురజాల మండలం చర్లగుడిపాడులో చోటుచేసుకుంది. ఎన్నికల ప్రచారంలో ఉత్సాహంగా పాల్గొంటున్న టీడీపీ నేతలను వైసీపీ మూకలు టార్గెట్ చేస్తున్నాయి. ఆ తర్వాత దాడి చేయాల్సిన వ్యక్తిని ఎంచుకుని అతడి ఇంటి ఎదురుగా మద్యం తాగడం.. ఈలలు వేయడం.. నినాదాలు చేసి కవ్విస్తారు. ఇదేమని ప్రశ్నించగానే తమ వెంట తెచ్చుకున్న ఇనుపరాడ్లతో దాడి చేయడం పరిపాటిగా మారింది. కూటమి తరఫున ఎవరూ ప్రచారంలో పాల్గొనకుండా భయభ్రాంతులకు గురి చేయాలనే కుట్రలో వైసీపీ మూకలు బరితెగిస్తున్నట్లు ఆయా ఘటనలు చూస్తే అర్థమవుతోంది. వీరికి కొందరు పోలీసులు పూర్తిగా సహకరిస్తున్నారని అందువల్లే వారు చెలరేగిపోతున్నట్లు ఆరోపణలున్నాయి.

మందు పోస్తున్నారు..



- ఏరులైపారుతున్న మద్యం
- ఎక్కడికక్కడ జోరుగా పంపిణీ
- ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా సరఫరా
- గ్రామాలు, పట్టణాల్లో పంపిణీకి ప్రత్యేక ఏర్పాట్లు
- ఉమ్మడి గుంటూరు జిల్లాలో ఖర్చు రూ.50 కోట్ల పైమాటే

(నరసరావుపేట, ఆంధ్రజ్యోతి)

ఎన్నికలు అంటేనే మందుబాబులకు పండుగ. చుక్క పడనిదే ప్రచారాలు జరగవు.. ప్రచారాల్లో సందడి ఉండదు. పోలింగ్ తేదీ సమీపిస్తోన్న కొద్దీ మద్యం పంపిణీ ముఖ్యమవుతోంది. ఎన్నికలంటేనే మద్యం పంపిణీ ఆనవాయితీగా మారింది. ప్రధాన పార్టీల అభ్యర్థులు మద్యం పంపిణీలో పోటీ పడుతుంటారంటే దానికి ఎంతటి ప్రాధాన్యం ఉందో అర్థమవుతోంది. మద్యం ఇవ్వకపోతే ఎక్కడ తనకు నష్టం జరుగుతుందోనని అభ్యర్థులు భావిస్తుంటారు. మద్యం ఎటు వైపు ఎక్కువగా పంపిణీ చేస్తే అటు వైపు కార్యకర్తలు, నేత లు హడావుడి ఉంటుంది. మద్యం పంపిణీ చేయకపోతే ఆ అభ్యర్థి డబ్బు తీయడంలేదన్న ప్రచారం కూడా చేస్తారు. దీంతో ఎన్నికల ప్రక్రియలో ఎక్కడ వెనుకపడతామోనన్న భయంతో ప్రధాన పార్టీలకు మద్యం పంపిణీ తప్పనిసరైంది. సార్వత్రిక ఎన్నికల పోలింగ్ తేదీ సమీపిస్తున్న కొద్దీ ఉమ్మడి గుంటూరు జిల్లాలో జోరుగా మద్యం పంపిణీ జరుగుతోంది. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల్లో మద్యం ఖర్చు రూ.50 కోట్లు పైమాటే అని సమాచారం. ఈ సారి ఎన్నికల నిబంధనల్లో మద్యంపై పటిష్ట నిఘా పెట్టారు. గతంలో ప్రైవేటు దుకాణాల్లో ఎంతమేర అవసరమైతే అంత స్టాకును ముందుగానే తెచ్చుకునే వారు. అయితే ఈ సారి మద్యం కేవలం ప్రభుత్వ దుకాణాల్లో అందుబాటులో ఉండటం.. అక్కడ విక్రయాలపై నిఘా పెట్టారు. దీంతో అభ్యర్థులు ముందుగానే మద్యం ఏర్పాట్లు చేసుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలో ఎక్కడికక్కడ మద్యం పంపిణీకి ఏర్పాట్లు జరిగాయని సమాచారం. ఉమ్మడి గుంటూరు జిల్లాలో రూ4.5 కోట్ల నుంచి 5 కోట్ల వరకు కేవలం మద్యానికే అభ్య ర్థులు ఖర్చు చేస్తున్నట్లు పార్టీ వర్గాల లెక్కలు తెలియ జేస్తున్నాయి. ఐదు రోజులుగా మద్యం పంపిణీ ఊపందు కుంది. ప్రతి రోజు పట్టణాల్లో వార్డులు, గ్రామాల వారీగా మద్యం పంపిణీ జరుగుతోంది. గ్రామాలు, వార్డుల్లో పార్టీ కార్యాలయాలు ఏర్పాటు చేసి అక్కడి నుంచి రాత్రి వేళ మద్యం పంపిణీ చేస్తున్నారు. ఓటర్ల సంఖ్య ఆధారంగా మద్యం సరఫరా జరుగుతోంది. వార్డులకు 4 నుంచి 9 కేసుల వరకు మద్యం కేటాయిస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో ఓటర్ల సంఖ్యకు అనుగుణంగా మద్యం కేసులు అందు తున్నాయి. క్వార్టర్ రూ.150 నుంచి రూ.250 ధర ఉన్న మద్యంను పంపిణీ చేస్తున్నారు. ఓటర్ల స్థాయిని బట్టి మద్యం బ్రాండ్‌లు మారుతున్నాయి. కొన్ని చోట్ల నేరుగా మద్యం కేసులను పంపిణీ చేస్తున్నారు. మరి కొన్ని చోట్ల స్లిప్‌లను అందజేస్తున్నారు. స్లిప్‌లలో పేర్కొన్న విధంగా నేతలు మద్యం తీసుకొచ్చి పంపిణీ చేస్తున్నారు. ఈ మేరకు ముందస్తుగానే బార్‌లలో అభ్యర్థులు మద్యం నిల్వ చేసు కున్నారు. ఇలా మందస్తు చర్యలు తీసుకోని నియోజక వర్గాల్లో వార్డుల వారీగా ఒక్కొక్కరికి రూ.200 చొప్పున నగదు అందచేస్తున్నారు. మద్యంతో పాటు మంసా హార భోజనం కూడా పంపిణీ చేస్తున్నారు. మందుబాబులకు పోలింగ్ వరకు ఎటువంటి ఇబ్బంది లేకుండానే మద్యం డోర్ డెలివరీ జరుగుతుంది. పోలింగ్ రోజు వరకు మద్యం పంపిణీ జరిగేలా ఎక్కడికక్కడ ఏర్పాట్లు జరిగాయి.

నేడు మాచర్లకు చంద్రబాబు

లోపలి పేజీలో..

మధ్యాహ్నం కళామందిరం సెంటర్‌లో ప్రజాగళం సభ

బీసీలు టీడీపీ కుటుంబ సభ్యులే..


సమావేశంలో మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్

- గుంటూరు పార్లమెంట్ కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని
- యాదవ సంఘీయులతో ఆత్మీయ సమావేశం

తెనాలి రూరల్, మే 9: వైసీపీ ప్రభుత్వంలో బీసీలను ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయ పరంగా ఎదగనివ్వకుండా ఓటు బ్యాంకుగా వాడుకున్నారని కూటమి ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ఆరోపించారు. గురువారం పట్టణంలోని ఎన్వీఆర్ కల్యాణమండపంలో కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, టీడీపీ నియోజవర్గ ఇన్‌చార్జి, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్‌లతో కలిసి యాదవ సంఘీయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ బీసీలు తొలినుండి తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులేనన్నారు. పార్టీని ఎన్టీఆర్ స్థాపించింది మొదలు పూర్తిగా నడిపించే బాధ్యత తీసుకుంది కూడా బీసీ సామాజిక వర్గం వారేనని చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ఎన్నికలకు ముందు బీసీ సోదరలకు, సోదరీమణులకు అనేక వాగ్దానాలు చేసిందని తీరా అధికారంలోకి వచ్చిన తరువాత వాటన్నింటిని మరిచి పాలన సాగించిందని విమర్శించారు. టీడీపీ హయాంలో బీసీల అభ్యున్నతికి ప్రవేశపెట్టిన అనేక పథకాలను నిర్వీర్యం చేసి వారిని సామాజికంగా ఆర్థికంగా దెబ్బతీసేలా పాలన చేసిందని ఆక్షేపించారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ నియోజవర్గంలో బీసీలలో పేదలందరికీ నివేసన స్థలాలు, పక్కా ఇల్లు కట్టించేలా ప్రణాళికా బద్ధంగా అమలు చేస్తామన్నారు. బీసీల ఆర్థికంగా బలపరిచేలా కూటమి ప్రభుత్వం పాలన ఉండనుందని తెలిపారు. మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బీసీలందరికీ రక్షణ చట్టంతో పాటు వారి అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం పాటుబడనుందన్నారు. రానున్న ఎన్నికల్లో కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటీచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేస్తున్న నాదెండ్ల మనోహర్‌ను గాజు గ్లాసు గుర్తుపై ఓటు వేసి ఆశీర్వదించాలని ఆలపాటి విజ్ఞప్తి చేశారు. ఇటీవల కాలంలో మృతి చెందిన మాజీమార్కెట్ యార్డు చైర్మన్ టీడీపీ సీనియర్ నాయకులు దివంగత గడవర్తి సుబ్బయ్యను స్మరించుకుంటూ ఆయనకు నివాళులర్పించి 5 నిముషాలు మౌనం పాటించారు. టీడీపీ పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ అధ్యక్షతన జరిగిన సభలో న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు, నిమ్మకాయల రమ్య, పెద్దసంఖ్యలో యాదవ సంఘీయులు, ఉమ్మడి పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


గడవర్తి సుబ్బయ్య మృతికి నివాళులర్పిస్తున్న పెమ్మసాని, నాదెండ్ల, ఆలపాటి తదితరులు


మిల్లులో దాచిన మద్యం బాటిల్‌లను స్వాధీనం చేసుకున్న ఎస్ఐ షామీర్‌బాషా

వైసీపీ నేత మిల్లులో మద్యం స్వాధీనం

రాజుపాలెం, సత్తెనపల్లి, మే9: మండలంలోని కోటనెమలిపురి గ్రామ బస్టాండ్ సెంటర్లోని మిల్లులో అక్రమంగా దాచివుంచిన 359 మద్యం బాటిళ్లను గురువారం అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఎన్నికల నేపథ్యంలో వైసీపీ నేతలకు, కార్యకర్తలకు అందజేసేందుకు తీసుకువచ్చి వైసీపీ నేత దొంతిరెడ్డి శ్రీనివాసరెడ్డికి చెందిన మిల్లులో దాచి ఉంచారని ఓవ్యక్తి అధికారులకు సమాచారం అందజేశారు. దీంతో ఎస్ఐ షామీర్‌భాషా ఎన్నికల అధికారి శేఖర్‌బాబు ఆధ్వర్యంలో మిల్లులో తనిఖీలు నిర్వహించి మొత్తం 359 మద్యం బాటిళ్లలను స్వాధీనం చేసుకున్నారు. వీటివిలువ రూ46,350 ఉంటుందన్నారు.

297 మద్యం బాటిళ్ళు స్వాధీనం

సత్తెనపల్లి పట్టణంలోని విక్టర్ బారు వెనుక నుంచి మూడు గోతాల్లో తీసుకువెళ్తున్న 297మద్యం బాటిళ్ళను సెబ్ సీఐ శ్రీనివాసరావు, ఎస్ఐ షరీఫ్‌లు బుధవారం రాత్రి దాడిచేసి పట్టుకున్నారు. నాగన్నకుంటకు చెందిన ఎం. మహేష్, కాకుమాను హృదయరాజులు మూడు గోతాల్లో మద్యం తీసుకొని వెళ్తున్నారనే సమాచారం మేరకు దాడి చేసి పట్టుకున్నామన్నారు. మద్యాన్ని స్వాధీనం చేసుకొని ఇద్దరిపై కేసులు నమోదు చేసిన్నట్టు సీఐ తెలిపారు.

తనిఖీల్లో నగదు సీజ్

గుంటూరు(తూర్పు),మే9: జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నేపథ్యం లో గురువారం ఫ్లైయింగ్ స్క్వాడ్‌లు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో భాగంగా గుంటూరు తూర్పు, పశ్చిమ, మంగళగిరినియోజకవర్గాల్లో వరుసగా రూ.2,96,500, రూ.42,500, రూ.87,500 నగదు, తాడికొండ నియోజకవర్గంలో రూ.35,000 వస్తువులను సీజ్ చేసినట్టు అధికారులు తెలిపారు. జిల్లాలో మే 9వ తేది సాయంత్రం 6 గంటల వరకు జరిగిన తనిఖీల్లో రూ.3,64,11,311 విలువైన నగదు, మద్యం, ఇతర వస్తువులను సీజ్ చేసినట్టు పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

- వైసీపీకి చెందిన డబ్బు తరలిండగా ఘటన?


కారసాని వెంకట్ (ఫైల్)

యడ్లపాడు, మే 9: రోడ్డు ప్రమాదానికి గురై యువకుడు మృతి చెందిన ఘటన మండలంలోని చెంఘిజ్‌ఖాన్‌పేట గ్రామ పరిధిలో గురువారం చోటుచేసుకుంది. సేకరించిన వివరాల ప్రకారం.. గుంటూరులోని పెద పలకలూరుకు చెందిన కారసాని శ్రీనివాసరావు కుమారుడు కారసాని వెంకట్(32) గత పదిరోజులుగా యడ్లపాడు మండలంలో వైసీపీకి మద్దతుగా తన్నీరు సీతారామయ్య కుమారుడు తన్నీరు రాజేష్‌తో కలసి పనిచేస్తున్నాడని తెలిసింది. ఈ నేపథ్యంలో ఓటర్లకు నగదు పంపిణీ చేసేందుకు ద్విచక్రవాహనంపై కొండవీడు గ్రామంవైపు ద్విచక్రవాహనంపై బయలుదేరినట్లు సమాచారం. విషయం తెలుసుకున్న పోలీసులు వారిని వెంబడించడంతో ద్విచక్రవాహనాన్ని అతి వేగంతో పోనిచ్చారు. దీనితో బున్నినగర్, చెంఘీజ్‌ఖాన్‌పేట గ్రామాల మధ్య ద్విచక్రవాహనం అదుపుతప్పి మార్జిన్‌లో పార్కుచేసి ఉన్న మరో ద్విచక్రవాహనాన్ని ఢీకొని ఇరువురూ పడిపోయారు. ఈ ఘటనలో వెంకట్ అక్కడికక్కడే చనిపోగా, రాజేష్ తీవ్రంగా గాయపడి అపస్మారక స్థితిలోకి వెళ్ళాడు. అతనిని గుంటూరులోని ప్రైవేటు హాస్పటల్‌కు తరలించారు. కాగా ఇద్దరూ కలసి సుమారు రూ.1.80 కోట్లు కొండవీడు మార్గంలోని గ్రామాలలోని ఓటర్లకు పంచేందుకు తరలిస్తున్నట్లు సమాచారం. అయితే పోలీసులు మాత్రం ఎలాంటి నగదును తరలించడం లేదని, అతి వేగం కారణంగానే ప్రమాదం జరిగిందని చెప్పడం విశేషం. కాగా పోలీసులు ఆ మొత్తాన్ని పక్కకు మళ్ళించినట్లు ఆరోపణలు వినవస్తున్నాయి.

రేపటి నుంచి మిర్చి యార్డుకు సెలవులు

గుంటూరు, మే 9 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు శనివారం నుంచి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. ఈ ఏడాది ఏప్రిల్ నెలలోనే ఎండలు ముదరడంతో యార్డులో కార్మికులు పని చేయడం చాలా కష్టంగా మారింది. అయినప్పటికీ ఎప్పటిలానే మే రెండో వారం వరకు యార్డులో లావాదేవీలను కొనసాగించారు. కాగా శుక్రవారం ఉదయం 6 గంటలవరకు మాత్రమే యార్డులోనికి సరుకుని అనుమతిస్తారు. వాటివరకే ట్రేడింగ్ జరుపుతారు. అనంతరం మిగిలిపోయిన టిక్కీలను రైతులు శీతలగిడ్డంగులకు తరలించుకో వాల్సి ఉంటుంది. తిరిగి జూన్ 10వ తేదీన యార్డు గేట్లు తెరుచుకొంటాయి.


ఆర్టీసీ బస్సులో ప్లకార్డు ప్రదర్శిస్తున్న కలెక్టర్ శివ శంకర్

ఆర్టీసీ బస్సులో కలెక్టర్

- ప్రయాణికులకు ఓటు హక్కు పై అవగాహన..

నరసరావుపేట, మే 9 : నరసరావుపేట ఆర్టీసీ బస్టాండ్‌లో జిల్లా కలెక్టర్, ఎన్నికల అధికారి శివశంకర్ లోతేటి డ్రైవర్లు, కండక్టర్లు, సిబ్బందికి స్వీప్ యాక్టివిటీ, ఓటు హక్కుపై గురువారం అవగాహన కల్పించారు. అనంతరం ఆయన సత్తెనపల్లి పల్లెవెలుగు బస్సులో ప్రయాణించారు.ప్లకార్డులు ప్రదర్శించి, ప్రయాణికులతో ముచ్చటించి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

అరాచక పాలనను అంతం చేద్దాం


కురగల్లు రచ్చబండలో ప్రసంగిస్తున్న నారా భువనేశ్వరి

- నారా భువనేశ్వరి
- లోకేశ్‌తో పాటు ఎన్నికల ప్రచారం

మంగళగిరి, మే 9: రాష్ట్రంలో ఇకమీదట ఎవ్వరూ భయపడుతూ బతకరాదని. ప్రతి ఒక్కరూ స్వేచ్ఛా స్వాతంత్ర్యాలతో హాయిగా జీవించే రోజులు రావాలంటే మే 13న ప్రతి ఓటరూ కూటమి అభ్యర్థులకే ఓటేసి గెలిపించాలని టీడీపి అధినేత నారా చంద్రబాబునాయుడు సతీమణి భువనేశ్వరి ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళగిరి నియోజకవర్గం కురగల్లులో గురువారం రాత్రి తనయుడు లోకేశ్‌తో కలిసి ఆమె ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ టీడీపి అధినేత చంద్రబాబును 53 రోజులపాటు జైలులో పెట్టినపుడు మహిళలంతా తనకు అండగా నిలిచారని గుర్తు చేసుకున్నారు. వారి స్ఫూర్తితోనే తాను రాష్ట్రవ్యాపితంగా నిజం గెలవాలి కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలిగానన్నారు. గత అయిదేళ్లుగా రాష్ట్రంలో అరాచక ప్రభుత్వం ప్రజలను ఎన్నో రకాలుగా ఇబ్బందులకు అవస్థలకు గురిచేసిందన్నారు. భారత రాజ్యాంగం ప్రజలకు ప్రసాదించిన స్వేచ్ఛ, స్వాతంత్రాలను జగన్ పూర్తిగా హరించివేసిందన్నారు. అందుకే స్వేచ్ఛ స్వాతంత్రాలకోసం ప్రజలు ఈ అరాచక ప్రభుత్వాన్ని మే 13న సాగనంపాలని విజ్ఞప్తి చేశారు. గత అయిదేళ్లుగా ఎంతోమంది టీడీపి కార్యకర్తలు తమ జీవితాలను త్యాగం చేసి ప్రాణాలను పణంగా పెట్టి అరాచక ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. అటువంటి కార్యకర్తలను తామెన్నటికీ మర్చిపోలేమన్నారు. వారందరినీ రాబోయే రోజుల్లో కన్నబిడ్డల్లా చూచుకుంటామన్నారు. ముఖ్యమంత్రి అంటే కేవలం బటన్ నొక్కడమే కాదు.. కష్టాల్లో వున్న ప్రజలను ఆదుకోవాలన్నారు. రాష్ట్ర విభజన తరువాత ప్రజలు కష్టాల్లో వున్నపుడు చంద్రబాబునాయుడు రాష్ట్రాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు శ్రమించారని గుర్తుచేశారు. ఇప్పటి పరిస్థితుల్లో కుటుంబానికి తండ్రిమాదిరి రాష్ట్రాన్ని ముందుకు నడిపించే నాయకుడు కావాలని, ఆ సమర్ధత చంద్రబాబుకు మాత్రమే ఉందన్నారు. మే 13న జరుగనున్న పోలింగ్‌లో మంగళగిరి నుంచి పోటీ చేస్తున్న లోకేశ్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని భువనేశ్వరి ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

కూటమి ప్రభుత్వంతోనే ముస్లింలకు భద్రత

- చేబ్రోలులో పెమ్మసాని శ్రీరత్న, ధూళిపాళ్ళ వైదీప్తి రోడ్ షో

పొన్నూరుటౌన్ (చేబ్రోలు), మే9: ముస్లిం మైనార్టీలకు కూటమి ప్రభుత్వంలోనే భద్రతా ఉంటుందని పెమ్మసాని శ్రీ రత్న, ధూళిపాళ్ళ నాగసాయి వైదీప్తి అన్నారు. గురువారం చేబ్రోలులో గుంటూరు అభ్యర్థి సతీమణి పెమ్మసాని శ్రీ రత్న, ఎమ్మెల్యే అభ్యర్థి కుమార్తె ధూళిపాళ్ళ నాగసాయి వైదీప్తి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో రోడ్ షో నిర్వహించారు. శ్రీరత్న మాట్లాడుతూ పొన్నూరు ప్రాంతంలో ధూళిపాళ్ళ కుటుంబం ప్రజా సేవలో దశాబ్దాల తరబడి కొనసాగుతున్నారన్నారు. వీరయ్య చౌదరి హయాంలో నుంచి నరేంద్ర కుమార్ వరకు పొన్నూరును టీడీపీకి అడ్డాగా మార్చారారన్నారు. సంగం డెయిరీ ద్వారా పాల రైతుల ఆదాయాన్ని పెంచటమే కాకుండా ఎందరో ఉపాధి కల్పిస్తున్నారన్నారు. పొన్నూరు ప్రాంత అభివృద్ధికే జీవితాలు అర్పించారన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం ప్రజలో అపోహలు సృష్టించేందుకు వేధింపులకు పాల్పడిందని ఆరోపించారు.వైదీప్తి మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లుగా ముస్లింలకు భద్రతా లేకుండా పోయిందన్నారు. గెలవనున్న కూటమి ప్రభుత్వంలో తిరిగి అన్ని పథకాలను ముస్లింలకు అములులోకి తేనున్నట్లు చెప్పారు. ప్రజలకు అందుబాటులో అండగా ఉండే పెమ్మసాని చంద్రశేఖర్‌ను, ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేసారు. కార్యక్రమంలో కూటమి శ్రేణులు పాల్గొన్నారు.


చేబ్రోలులో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న శ్రీరత్న, వైదీప్తి

ఎన్నికల సిబ్బందికి ప్రత్యేక మెను

పిడుగురాళ్ళ, మే9: ఇప్పటివరకు జరిగిన అన్ని ఎన్నికల్లో పోలింగ్ ప్రక్రియకు వచ్చిన సిబ్బందికి ఆయా గ్రామాలలో పట్టణాలలో ఇరుపార్టీల నేతలు భోజన, టిఫిన్ సౌకర్యాలు ఏర్పాటు చేసుకోవడం తెలిసిందే. ఈఎన్నికల్లో అలాంటివి ఏమీ లేకుండా ఎన్నికల కమిషన్ బుధవారం ఓ జీఓ జారీచేసింది. అదేమిటంటే ఈ నెల 13న జరుగనున్న ఎన్నికల ప్రక్రియకు కేటాయించిన పోలింగ్ సిబ్బంది భోజన సదుపాయాల కోసం ఏ రాజకీయపార్టీ నేతలను ఆశ్రయించకుండా తగిన నిధులు విడుదల చేయడంతో పాటు ఎన్నికల సిబ్బందికి 12వతేదీ రాత్రి భోజనం, 13వతేదీ ఉదయం అల్పాహారం, భోజనం, సాయంత్రం స్నాక్స్, కొబ్బరిబొండా, జ్యూస్ లాంటివి ఏర్పాటు చేసుకోవాలని మెను కూడా ప్రకటించింది. ఎన్నికలకు ముందు రోజు 12వ తేదీ సాయంత్రం టిఫిన్, రాత్రికి భోజనంలో చపాతి, రైస్, ఆకుకూర పప్పు, రోటీ పచ్చడి, టమాట ఆలు కర్రీ, పెరుగు, రసం, అరటిపండు, మరునాడు ఉదయం 3 ఇడ్లీ, రెండు గారె, 9 గంటలకు జ్యూస్, 11 గంటలకు స్నాక్స్ 12.30 గంటలకు వెజిటబుల్ బిర్యాని, 3 గంటలకు బిస్కెట్స్, టీ, సాయంత్రం 6 గంటలకు అల్పాహారంతో మెను ఏర్పాటు చేసింది.


బ్రహ్మారెడ్డి సమక్షంలో టీడీపీలో చేరిన రమేష్ తదితరులు

టీడీపీలో చేరిన వైసీపీ సర్పంచ్

- సాదరంగా ఆహ్వానించిన జూలకంటి బ్రహ్మారెడ్డి

దుర్గి, మే9: మండలంలోని గజాపురంకు చెందిన వైసీపీ సర్పంచ్ జక్కా రమేష్ ఆ పార్టీని వీడి టీడీపీలో చేరారు. మండల కేంద్రమైన వెల్దుర్తిలో కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి సమక్షంలో గురువారం టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. రమేష్‌తోపాటు మరో 20 కుటుంబాల వారికి పార్టీ కండువా కప్పి బ్రహ్మారెడ్డి సాదరంగా ఆహ్వానించారు. రమేష్ మాట్లాడుతూ. వైసీపీ బలోపేతానికి ఎంతో కృషి చేసినప్పటికీ చివరికి తమకు నిందలు, అవమానాలే మిగిలాయని, అందుకే ఆ పార్టీలో ఇమడలేక టీడీపీలో చేరామని అన్నారు.

నేడు చంద్రబాబు పర్యటన

మాచర్లటౌన్,మే9: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ సీఎం చంద్రబాబునాయుడు శుక్రవారం మాచర్ల పట్టణానికి విచ్చేయనున్నారని జూలకంటి బ్రహ్మారెడ్డి గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మధ్యాహ్నం 3గంటలకు కళామందిరంసెంటర్లో బహిరంగ సభలో చంద్రబాబు ప్రసంగిస్తారన్నారు. నియోజకవర్గ పరిధిలోని మాచర్ల, వెల్దుర్తి, కారంపూడి, దుర్గి, రెంటచింతల మండలాల నుంచి కూటమి నేతలు తరలిరావాలని పిలుపునిచ్చారు.


వీరాపురంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న డాక్టర్ మేఘన తదితరులు

శ్రీకృష్ణదేవరాయలు గెలుపు

పల్నాడు అభివృద్ధికి మలుపు

- ఎంపీ అభ్యర్థి లావు సతీమణి మేఘన

పిడుగురాళ్ల: పల్నాడు ప్రాంతం అభివృద్ధి, రైతులకు సాగునీరు పుష్కలంగా అందాలన్నా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడంతోనే సాధ్యమవుతుందని నరసరావుపేట ఎంపీ అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలు సతీమణి డాక్టర్ మేఘన తెలిపారు. గురువారం పిడుగురాళ్ల మండలం వీరాపురం, దాచేపల్లి మండలంలోని ఇరికేపల్లి గ్రామంలో మహిళలు, పార్టీశ్రేణులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మేఘన మాట్లాడుతూ పల్నాడు ప్రాంతమంటేనే రైతులు అధికంగా వుండే ప్రాంతమని, రెండు పంటలకు సాగునీరు అందించేందుకు మేజర్, మైనర్ కాల్వల మరమ్మతులు పూర్తి చేసే లక్ష్యంతో టీడీసీ పనిచేస్తుందన్నారు. రైతులకు వెన్నుదన్నుగా వుండే టీడీపీని గెలిపించేందుకు ఎంపి అభ్యర్థి లావు శ్రీకృష్ణదేవరాయలుకు, గురజాల అభ్యర్థి యరపతినేని శ్రీనివాసరావుకు సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వున్నం నాగమల్లిఖార్జునరావుతో పాటు పలువురు నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


వేల్పూరులో పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డీఐజీ అజితిసింగ్

ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా చూడాలి

- డీఐజీ డాక్టర్ అజిత్‌సింగ్

వేల్పూరు(శావల్యాపురం)మే 9: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా ప్రశాంతంగా పోలింగ్ జరిగేలా ముందస్తు జాగ్రత్తలు పాటించాలని పల్నాడు జిల్లా ఎన్నికల పోలీసు పరిశీలకులు, డీఐజీ డాక్టర్ అజిత్‌సింగ్ సిబ్బందిని ఆదేశించారు. శావల్యాపురం మండలంలోని సమస్యాత్మక గ్రామాల్లో ఒకటైన వేల్పూరులోని పోలింగ్ కేంద్రాలను ఆయన గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల భవనాలు, పోలింగ్ బూత్ నెంబర్‌లు, మౌలిక వసతులు, పరిసరాలను పరిశీలించి సిబ్బందికి తగిన సూచనలు అందజేశారు. వినుకొండ నియోజకవర్గంలోని సమస్యాత్మక గ్రామాలు, ఆయా గ్రామాలలో గతంలో ఎన్నికలు జరిగిన తీరు, సీసీ కెమేరాల ఏర్పాటు తదితర అంశాలను గురించి వినుకొండ రూరల్ సీఐ ఉప్పుటూరి సుధాకర్‌రావును ఆరా తీశారు. వారితో పాటు ఎస్ఐ చల్లా సురేష్, కానిస్టేబుళ్లు ఉన్నారు.

వైసీపీ ప్రచారంలో వలంటీర్

బాపట్ల, మే 9 : పట్టణంలోని భీమావారిపాలెం సచివాలయం పరిధిలో గురువారం నిర్వహించిన వైసీపీ ఎన్నికల ప్రచారంలో ఓ మహిళా వలంటీరు పాల్గొన్నారని టీడీపీ నాయకులు ఆరోపించారు. దీనిపై మునిసిపల్ అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఆమెపై చర్యలు తీసుకోలేదని, తక్షణమే ఆ వలంటీరుని విధులనుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.


భీమావారిపాలెంలో వైసీపీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వలంటీర్

అర్ధరాత్రి ప్రచారం

- నిబంధనలకు విరుద్ధంగా వైసీపీ ఎన్నికల ప్రచారం
- తుమ్మకోటలో అర్ధరాత్రి ఒంటి గంట దాకా..
- వైసీపీకి అనుకూలంగా నిలిచిన ఎస్ఐ నారాయణరెడ్డి

మాచర్లటౌన్, మే 9: మాచర్ల నియోజకవర్గంలో వైసీపీ ఎన్నికల ప్రచారం ఎన్నికల నిబంధనలకు విరుద్ధంగా సాగుతోంది. బుధవారం నియోజకవర్గంలోని మాచర్ల మండలం కొత్తపల్లి, ద్వారకాపురి, లచ్చంబావి, అచమ్మకుంట, సుబ్బారెడ్డిపాలెం, బెల్లంకొండవారిపాలెం, నాగులవరం, తాళ్లపల్లి, భైరవునిపాడులతోపాటు రెంటచింతల మండలం తుమ్మకోటలో వైసీపీ నేతలు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అయితే ఎన్నికల నిబంధనల ప్రచారం ప్రచారం రాత్రి 10 గంటలకు ముగించాల్సి ఉంది. నిబంధనలకు విరుద్ధంగా ఒకే రోజు మరిన్ని గ్రామాలు ప్రచారాలు పెట్టుకొని తుమ్మకోటలో రాత్రి 11 గంటల తరువాత ప్రచారం ప్రారంభించి అర్ధరాత్రి ఒంటిగంట దాకా కొనసాగించారు. ప్రచారంలో బాణాసంచా, డప్పులు, డీజేలు ఉపయోగించడంతో గ్రామ ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. ఇదంతా రెంటచింతల ఎస్ఐ కేవీ నారాయణరెడ్డి ఆధ్వర్యాన జరగడం విశేషం. మద్యం సేవించిన యువకులు బైకుల సైలెన్సర్లు పీకేసి భారీ శబ్దాలతో రౌండ్లు కొట్టడం చేశారు. టీడీపీ ప్రచారం జరుగుతుంటే రాత్రి 10 గంటలకు పది నిమిషాల ముందే ఆపాలని హుకుం జారీ చేసే సదరు ఎస్ఐ వైసీపీ ప్రచారం విషయంలో పూర్తిగా వైసీపీకి సహకరించడం విమర్శలకు దారి తీస్తోంది. తుమ్మకోట గ్రామంలో బైకులపై టీడీపీకి సంబంధించి చంద్రబాబు స్టిక్కర్లు ఉంటే స్టిక్కర్లు తొలగిస్తూ యువతతో ఘర్షణ పడ్డారు ఎస్ఐ నారాయణరెడ్డి. అదే వైసీపీకి సంబంధించి జగన్‌మోహన్‌రెడ్డి స్టిక్కర్లు ఉంటే వాటిని తొలగించకుండానే చూసీచూడనట్టు వెళ్లిపోయారు. ప్రచారంలో నరసరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్, ఎమ్మెల్యే అభ్యర్థి పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, పోట్ల ముత్తయ్య, పి సంపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

కేసు నమోదు చేశాం: ఆర్వో శ్యాంప్రసాద్

తుమ్మకోటలో అర్ధరాత్రి వరకు జరిగిన వైసీపీ ప్రచారంపై సీవీజీ యాప్ ద్వారా ఫిర్యాదు అందిందని, సమయం ముగిసినప్పటికీ ప్రచారం జరగడంతో కేసు నమోదు చేసినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్యాంప్రసాద్ అన్నారు. ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

అబద్ధాల పాలనకు చెల్లు చీటి

- 1604వ రోజుకు రైతుల ఆందోళనలు


వెంకటపాలెం శిబిరంలో నినాదాలు చేస్తున్న మహిళలు

తుళ్లూరు, మే9: అమరావతే రాష్ట్ర రాజధాని అని, అధికారంలోకి వచ్చిన తరువత బ్రహ్మాండంగా కడతామని చెప్పిన సీఎం జగన్‌రెడ్డి మూడు రాజధానులని ప్రజలను మోసం చేశాడని రాజధాని అమరావతికి 33వేల ఎకరాల భూములు త్యాగం చేసిన రైతులు పేర్కొన్నారు. బిల్డ్ అమరావతి, సేవ్ ఆంధ్రప్రదేశ్ అంటూ రైతులు, మహిళలు, రైతు కూలీలు చేస్తున్న ఆందోళనలు గురువారం నాటికి 1604వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా రైతు ధర్నా శిబిరాలు ఇళ్ల వద్ద నుంచి వారు మట్లాడుతూ, ఐదేళ్ల అబద్ధాలతో వైసీపీ సర్కార్ పాలన గడిచిందన్నారు. నిజమైన అభివృద్ధి జరిగే పాలన రాబోతుందన్నారు. అమరావతి వెలుగు కార్యక్రమం కొనసాగింది. దీపాలు వెలిగించి బిల్డ్ అమరావతి, జై ఆంధ్రప్రదేశ్ అంటూ నినాదాలు చేశారు. రాజధాని 29గ్రామాల్లో నిరసనలు, ఆందోళనలు కొనసాగుతున్నాయి.

నెక్ సూచించిన కోడిగుడ్ల ధర

- విజయవాడ జోన్ ప్లాస్టిక్ ట్రేలో సరఫరా చేసే ఫారం గేటు గుడ్డు ధర రూ.5.25
- నెక్ విజయవాడ ఆఫీస్ ఫోన్: 74165 82559

బ్రాయిలర్ ధరలు

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్

బ్రాయిలర్ బర్డ్	152, 161, 172
చికెన్ విత్ స్కిన్	292.00
చికెన్ స్కిన్ లెస్	302.00

69,876 మిర్చి టిక్కీల అమ్మకం

గుంటూరు, మే 9 (ఆంధ్రజ్యోతి): మిర్చియార్డుకు గురువారం 55,964 మిర్చి టిక్కీలు విక్రయానికి రాగా అందులో 69,876 అమ్మకం జరిగినట్లు గుంటూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ ఉన్నతశ్రేణి కార్యదర్శి ఐ వెంకటేశ్వరరెడ్డి తెలిపారు. ఇంకా యార్డు ఆవరణలో 28,712 మిర్చి టిక్కీలు నిల్వ ఉన్నట్లు పేర్కొన్నారు. వివిధ రకాల మిరపకాయలకు ధరలు ఈ కింది విధంగా నమోదయ్యాయి.

వెరైటీ	కనిష్ఠధర	గరిష్ఠధర
నాన్ ఏసీ కామన్ వెరైటీ		
334	8500	17800
నెంబరు. 5	9000	15000
273	9500	13000
341	9000	14000
4884	8500	12000
సూపర్ 10	15600	17000
నాన్ ఏసీ స్పెషల్ వెరైటీ		
తేజ	8000	20500
బ్యాడిగి	8500	15500
దేవనూరు డీలక్స్	9000	16000
తెల్లకాయలు	5000	11000

గుంటూరు సిటీ వార్తలు

◆ గుంటూరు తూర్పు ◆ పశ్చిమ

మైనార్టీల పక్షపాతి చంద్రబాబు

● టీడీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లాల్ వజీర్

గుంటూరు, మే 9(ఆంధ్రజ్యోతి): ముస్లిం మైనార్టీ మహిళలకు 50 సంవత్సరాలు దాటిన వారికి రూ.4 వేలు పెన్షన్ ఇస్తామని మేనిఫెస్టోలో పెట్టడం హర్షదాయకమని టీడీపీ మైనార్టీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ లాల్ వజీర్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. కబరస్థాన్లు, ఈద్గాలకు స్థలాలు కేటాయిస్తామని, విజయవాడలో హజ్ హౌస్ కట్టిస్తామని చంద్రబాబు హామీ ఇవ్వడం హర్షదాయకమన్నారు. జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ ఘని మాట్లాడుతూ ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేసి వడ్డీ లేని రుణాలు ఐదు లక్షల వరకు ఇస్తామని తెలిపారు. మసీదు నిర్మాణం కొరకు ప్రతినెల రూ.5 వేలు ఇస్తామని అన్నారు. హజ్ యాత్రకు లక్ష రూపాయలు ఇస్తామని తెలిపారు. మైనార్టీలందరూ వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడి తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ జాన్ సైదా, షేక్ రుస్తుంబాబు, ఇలాహి పాల్గొన్నారు.

రాష్ట్రానికి కాపు కాస్తాం.. కూటమిని గెలిపిస్తాం

● గుంటూరులో 10 కాపు సంఘాల నేతల ప్రకటన

గుంటూరు, మే 9(ఆంధ్రజ్యోతి): రాష్ట్రానికి కాపు కాసి టీడీపీ-జనసేన-బీజేపీ కూటమిని గెలిపిస్తామని కాపు సంఘాల ఐక్యకార్యాచరణ సమితి నేతలు తేల్చి చెప్పారు. గుంటూరు బ్రాడీపేటలోని ఒక హోటల్‌లో వారు గురువారం ఉదయం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కాపు న్యాయవాదుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సీహెచ్‌వీ సత్యనారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం కాపులను అణగదొక్కిందన్నారు. ఉమ్మడి గుంటూరు జిల్లాలో మూడు ఏపీపీ పోస్టుల్లో ఉన్న కాపులను తొలగించారని, అది కాపులను అణచివేసే కుట్ర అని చెప్పారు. జనసేన రాష్ట్ర అధికార ప్రతినిధి, మహిళా కాపునాడు నేత కన్నా రజని మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్నికలు బీహార్‌ను మించి దారుణాలు జరుగుతాయని, కాపు కాయాల్సిన బాధ్యత కాపులదేనని అన్నారు. రాష్ట్రం కోసం కాపులంతా ఒక సంకల్పం తీసుకున్నారని చెప్పారు. సౌత్ ఇండియన్ కాపు అసోసియేషన్ అధికార ప్రతినిధి వెలిదండి కోటేశ్వరరావు మాట్లాడుతూ పవన్ అడుగుజాడల్లో కాపు సంఘాలన్నీ నడవాలని కోరారు. వైసీపీది అలీబాబా 151 దొంగల ముఠా అని, వారికి ఇక మూడు రోజులే గడువు ఉందని, పెమ్మసాని, మాధవి, నసీర్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తామని అన్నారు. పోలీస్ అధికారుల సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి దళవాయి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ నీతి, నిజాయితీ కలిగిన రాజకీయాల కోసం ఎన్నో బాధలు భరించి ముందుకు వస్తున్న పవన్ కల్యాణ్‌ను బలపరచాలని కోరారు. విడుదల రజనీ కాపు కార్డు వాడుకున్నా కాపుల నుంచి ఒక్క ఓటూ ఆమెకు పడదని తేల్చి చెప్పారు. సమావేశంలో రాగం సదాశివరావు, నరాలశెట్టి సీతారామయ్య, శిఖరం విజయభాస్కర్, యంగళశెట్టి సాంబశివరావు, లవకుమార్, మల్లికార్జునరావు, మొత్తం 10 సంఘాల నేతలు పాల్గొన్నారు.



సమావేశంలో కాపు సంఘాల నేతలు

టీడీపీతోనే ముస్లింలకు భవిష్యత్తు

● ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు సుభాని



టీడీపీ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేస్తున్న సుభాని

గుంటూరు, మే 9: టీడీపీ అధికారంలోకి వస్తేనే రాష్ట్రంలో ముస్లింలకు భవిష్యత్తు ఉంటుందని, వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమికి ఓటు వేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుంటూరు జిల్లా వక్ఫ్ బోర్డు మాజీ జాయింట్ సెక్రటరీ, ముస్లిం సేన రాష్ట్ర అధ్యక్షుడు షేక్ సుభాని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సుభాని టీడీపీ గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, గుంటూరు పశ్చిమ నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి గళ్లా మాధవి గెలుపు కోసం విస్తృతంగా ఇంటింటికి ప్రచారం చేపట్టారు. తోపుడు బండ్ల వ్యాపారస్తులకు టీడీపీ మ్యానిఫెస్టోలోని సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ముస్లింలకు అన్ని విధాలుగా అభివృద్ధి చేసింది చంద్రబాబు మాత్రమేనని నేడు ఓటు రాజకీయాల కోసం 4 శాతం రిజర్వేషన్ల పేరిట జగన్ వీర ప్రగల్భాలు పలుకుతున్నారన్నారు. నియోజకవర్గంలో ఉన్న ముస్లిం టైలర్లను కలిసి ముస్లింల సంక్షేమం కోసం టీడీపీని గెలిపించాలని కోరామని సుభాని తెలిపారు. ముస్లింలందరూ ఎన్డీఏ కూటమి అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోబాల్డ్‌పేట మసీదు వద్ద, గుజ్జనగుండ్ల, దేవాపురం ఏరియాలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. చంద్రబాబు వస్తేనే ముస్లింలకు ఆంక్షలు లేని దుల్హన్ పథకం అమలు, అంబేద్కర్ విదేశీ విద్య, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ రుణాలు లభిస్తాయని, అందుకే ముస్లింలందరూ టీడీపీని గెలిపించుకోవలసిన బాధ్యత ఉందని తెలిపారు. కార్యక్రమంలో షేక్ రెహమాన్, అహ్మద్ పలువురు నాయకులున్నారు.

కళాకారులకు ఆదరణ దక్కాలంటే టీడీపీ రావాలి

● టీడీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పప్పుల దేవదాసు

గుంటూరు, మే 9(ఆంధ్రజ్యోతి): డప్పు, చర్మ, జానపద కళాకారులకు పూర్వ వైభవం రావాలంటే టీడీపీ అధికారంలోకి రావాలని టీడీపీ జిల్లా సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పప్పుల దేవదాస్ అన్నారు. టీడీపీ జిల్లా కార్యాలయంలో గురువారం జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాకారుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా 50 సంవత్సరాలు దాటిన డప్పు, చర్మ కళాకారులకు పెన్షన్ పథకం ప్రవేశపెట్టిన ఘనత చంద్రబాబుదేనన్నారు. కళాకారులకు ఉచితంగా డప్పు, అలంకరణ దుస్తులు కూడా ఏర్పాటు చేసి వారిని ప్రోత్సాహించారని గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికలలో గుంటూరు పార్లమెంట్ టీడీపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌తోపాటు, పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ స్థానాలలోని ఉమ్మడి అభ్యర్థులకు కళాకారులు ఓటు హక్కు ద్వారా మద్దతు తెలపాలని కోరారు. సమావేశంలో కె.వెంకటరమణ, మన్నెం జానకి, పి.పద్మలత పాల్గొన్నారు.

స్కానింగ్ కేంద్రాల్లో డీఎంహెచ్‌వో తనిఖీలు



స్కానింగ్ కేంద్రం పరిశీలిస్తున్న డీఎంహెచ్‌వో

గుంటూరు (మెడికల్) మే 9 : జిల్లాలో పలు స్కానింగ్ కేంద్రాలు, ఆసుపత్రులను జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కే.విజయలక్ష్మి గురువారం ఆకస్మికంగా తనిఖీలు చేశారు. గుంటూరు నగరంలోని నందన హాస్పిటల్, వెంకటేశ్వర నర్సింగ్ హోమ్, కాటూరి వైద్యశాల, తెనాలి పరిధిలోని డీవీసీ హాస్పిటల్, వీ కార్డియాక్ సెంటర్‌లను డీఎంహెచ్‌వో సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా ఆసుపత్రుల్లోని అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్లు, ఫైర్ ఎక్విప్‌మెంట్, బయో మెడికల్ వేస్ట్ డిస్పోజబుల్ విధానాలను ఆమె పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు నిబంధనలు, ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని డీఎంహెచ్‌వో డాక్టర్ విజయలక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో డెమో జయప్రసాద్ పాల్గొన్నారు.

జొన్నలగడ్డలో రూ.20 లక్షలు పట్టివేత



కారులో స్వాధీనం చేసుకున్న నగదుతో ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది

గుంటూరు, మే 9 : రూరల్ మండల పరిధిలో గల జొన్నలగడ్డ గ్రామ సమీపంలో పోలీసుల తనిఖీల్లో రూ.20 లక్షలు పట్టుబడ్డాయి. గురువారం ఫ్లయింగ్ స్క్వాడ్ సిబ్బంది జొన్నలగడ్డ సమీపంలో వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా విజయవాడ కృష్ణలంకకు చెందిన కారు డ్రైవర్ శాంసన్ కారులో వెళుతున్నాడు. ఆ సమయంలో ఎన్నికల విధులలో ఉన్న సిబ్బంది అనుమానం వచ్చి కారుని తనిఖీ చేయగా అందులో రూ.20 లక్షల డబ్బు పట్టుబడింది. సరైన కారణాలు చూపనందున తదుపరి చర్యల నిమిత్తం నల్లపాడు పోలీస్ స్టేషన్‌కి తరలించారు. నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ప్రజా సమస్యలను గాలికొదిలేసిన వైసీపీ

● పశ్చిమ నియోజకవర్గ కూటమి అభ్యర్థి గళ్లా మాధవి



ప్రజలకు అభివాదం చేస్తున్న గళ్లా మాధవి, చిత్రంలో షరీఫ్

గుంటూరు, మే 9 (ఆంధ్రజ్యోతి) : వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టకుండా, ప్రజలను గాలికి వదిలేసారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గం టీడీపీ- జనసేన- బీజేపీ కూటమి అభ్యర్థి గళ్లా మాధవి అన్నారు. నియోజకవర్గంలోని 23వ డివిజన్ గుండారావుపేట, 35వ డివిజన్ పట్టాభిపురంలో శాసన మండలి మాజీ ఛైర్మన్ మొహమ్మద్ షరీఫ్‌తో కలిసి గళ్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గుండారావుపేటలో స్థానిక సమస్యలు ఆమెకు స్వాగతం పలికాయి. డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా వుంది. మంచి నీటి పైపు లైనులు డ్రైనేజీలో ఉన్నాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గతంలో కలుషిత నీరు తాగి అనేక మంది చనిపోయినా కూడా వైసీపీ ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేకపోయిందని, పాలకులు ప్రజా సమస్యలు పరిష్కరించాలి తప్ప, 'మీకు పథకాలు ఇస్తున్నాం.. ప్రజా సమస్యలు పట్టించుకోము' అంటే కుదరదని మాధవి హెచ్చరించారు. తాము అధికారంలోకి రాబోతున్నామని, వచ్చిన వెంటనే ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని గళ్లా మాధవి హామీనిచ్చారు. 23వ డివిజన్‌కు చెందిన వైసీపీలో సీనియర్ నాయకులు విచ్చేపల్లి కోటి రత్నారెడ్డి, 32వ డివిజన్‌కు చెందిన వైసీపీ డివిజన్ అధ్యక్షుడు మన్నేపల్లి కోటేశ్వరరావు, వీరితో పాటు 150 మంది బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన పురోహితులు టీడీపీలో చేరారు. వారికి టీడీపీ జోన్ 5 ఇన్‌చార్జి కోవెలమూడి రవీంద్ర పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కోనూరి సతీష్ శర్మ, పాటిబండ్ల విజయ్ పాల్గొన్నారు.

రాజేంద్రనగర్‌లో మాధవి ఎన్నికల ప్రచారం

గుంటూరు పశ్చిమ నియోజకవర్గం 38వ డివిజన్ రాజేంద్రనగర్‌లో గళ్లా మాధవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మే 13న జరిగే ఎన్నికలు చాలా ప్రత్యేకమని, కూటమిని అధికారంలోకి తెచ్చేందుకు ప్రతి ఒక్కరూ టీడీపీకి ఓటు వేసి సహకరించాలని కోరారు. మంచి చేయని వైసీపీకి ఓటు అడిగే అర్హత లేదని, వైసీపీ ప్రలోభాలకు ఎవరూ లొంగిపోవద్దని పిలుపునిచ్చారు. గుంటూరు పశ్చిమ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరం సైకిల్ గుర్తుకే ఓటు వేద్దామని గళ్లా మాధవి తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహ కార్యదర్శి మన్నవ మోహనకృష్ణ, మానం పద్మశ్రీ, లాల్ వజీర్, షైలాలి, కొల్లి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మాధవి గెలుపు నా చెల్లెలి గెలుపు : పవన్ కల్యాణ్



పవన్ కల్యాణ్‌తో గళ్లా మాధవి, రామచంద్రరావు

కూటమి ధర్మం ప్రకారం గుంటూరు పశ్చిమలో గళ్లా మాధవిని గెలిపించాలని, ఆమె గెలుపు తన చెల్లెలి గెలుపేనని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. మంగళగిరిలోని జనసేన కేంద్ర కార్యాలయంలో గురువారం గళ్లా మాధవి, రామచంద్ర రావు దంపతులు జనసేనాని పవన్ కల్యాణ్‌ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారికి అభినందనలు తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా తెలుగుదేశం నుంచి పోటీ చేస్తున్న మాధవి పట్ల జనసైనికులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మాధవిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కూటమి ధర్మం ప్రకారం మద్దతు ఇవ్వాలని కోరారు. ఇప్పటికే వైసీపీ ఓటమి ఖాయం అయిందని తెలిపారు. అన్ని చోట్ల జనసేన నాయకులు తెలుగుదేశం పార్టీకి సహకరించాలని, తెలుగుదేశం, బీజేపీ నాయకులు కూడా మరింత మెజార్టీ కోసం కృషి చేయాలని కోరారు. గుంటూరు జిల్లా మొత్తంలో కూటమి తరుపున పోటీ చేస్తున్న వారిలో మాధవి ఒక్కరే మహిళని అన్నారు. ఆమె ధైర్యం, వ్యక్తిత్వం మరువలేనివని అన్నారు. ఇటీవల చంద్రబాబు పర్యటనలో తాను మాధవిని చూసి ఆశ్చర్యపోయానని తెలిపారు. అటువంటి వారు గెలిస్తే రౌడీమూకను, కబ్జాదారులను తరిమికొట్టవచ్చని చెప్పారు.

ల్యాండ్ టైటిలింగ్ చట్టం జగన్ మెడకు ఉరితాడే

● తూర్పు నియోజకవర్గ కూటమి అభ్యర్థి నసీర్

గుంటూరు మే 9(ఆంధ్రజ్యోతి): ల్యాండ్ టైటిలింగ్ చట్టం అమల్లోకి వస్తే పేదల భూములకు రక్షణ ఉండదని గుంటూరు తూర్పు నియోజకవర్గ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థి మొహమ్మద్ నసీర్ హెచ్చరించారు. ఆ చట్టం జగన్ మెడకు ఉరితాడు కాబోతోందని అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా 11, 14 డివిజన్లలో ఆనందపేట, సంగడిగుంటలో ఇంటింటికి వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. స్థానికుల చెప్పిన సమస్యలను సావధానంగా విన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ల్యాండ్ టైటిలింగ్ చట్టం ద్వారా పేద, మధ్య తరగతి ప్రజలు కష్టపడి సంపాదించుకుంటున్న భూములకు ఏమాత్రం రక్షణ ఉండదని హెచ్చరించారు. ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ అనే ఉరితాడు జగన్ మెడకు చుట్టుకొని ఉరిపడడం ఖాయమని జోస్యం చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలో రావడం ఖాయమని, అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే ముస్తఫా తన కుటుంబ సభ్యుల గుట్కా, గంజాయి, వ్యాపారాలను కూకటి వేళ్లతో తొలగించి యువత భవిష్యత్తును తీర్చిదిద్దుతానని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అభివృద్ధి చెందాలంటే తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యమన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్‌రెడ్డి మాయమాటలతో ప్రజలను మోసం చేయడం తప్ప ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. సంక్షేమం, అభివృద్ధి సమానంగా జరగాలంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలన్నారు. తనకు, పెమ్మసాని చంద్రశేఖర్‌కు ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఉస్మాన్, సమీర్, మజార్, వేముల జ్యోతి, వహీద్, మల్లంపూడి శ్రీనివాస్, కాలం తదితరులు పాల్గొన్నారు

తూర్పును అన్నివిధాలా అభివృద్ధి చేస్తా!

గుంటూరు తూర్పు నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని కూటమి అభ్యర్థి నసీర్ చెప్పారు. గుంటూరు 53వ డివిజన్ సంజీవ్ నగర్‌లో వైసీపీకి చెందిన పుచ్చల జస్వంత్, పొట్లూరి బుజ్జి,



పార్టీలో చేరినవారితో నసీర్, దేగల



ఎన్నికల ప్రచారంలో ప్రజలను ఓట్లు అభ్యర్థిస్తున్న నసీర్

కాకుమాను రాజా, కొట్టేపోగు మల్లేశ్వరి, కాకుమాను రఘు, జానీ, విజయ్ 100 కుటుంబాలు గురువారం నసీర్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరాయి. వారికి నసీర్, నగర అధ్యక్షుడు డేగల ప్రభాకర్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నసీర్ మాట్లాడుతూ పార్టీలో చేరిన ప్రతి ఒక్కరూ రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ గెలుపునకు కృషి చేయాలని కోరారు. ప్రతి ఒక్కరూ చంద్రబాబు ప్రవేశపెట్టిన ప్రతి పథకాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి కూటమి ప్రభుత్వం వల్ల జరిగే ప్రయోజనాలను వివరించాలన్నారు. గత పదేళ్లుగా వైసీపీ ప్రభుత్వం వల్ల జరిగిన అభివృద్ధి మాటేమోగానీ, గుట్కా, గంజాయి ఏరులై పారిందన్నారు. ముస్తఫా గుంటూరు తూర్పు నియోజకవర్గంను గుట్కా, మత్తు పదార్థాలకు, గంజాయికి కేంద్రంగా మార్చేశారన్నారు. రేపటి తరం భవిష్యత్తు బాగుపడాలంటే ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను, తనను ప్రతి ఒక్కరు తమ అమూల్యమైన ఓటు వేసి కూటమి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో గుడిమెట్ల దయారత్నం, మహంకాళి నరసింహారావు, జనసేన కిషోర్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అభివృద్ధి మొదలు

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే తూర్పులో అభివృద్ధి మొదలవుతుందని నసీర్ తెలిపారు. గడ్డిపాడులో జరిగిన ఎన్నికల ప్రచారంలో డేగల ప్రభాకర్‌తో కలిసి ఆయన పాల్గొన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పేదవాడి కలగా వున్న ఇళ్ల పట్టాలను ఇప్పించి వారి కలలను సాకారం చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రజావేదికను కూల్చేసి, అన్న క్యాంటీన్లు మూసేసి జగన్ పేదల కడుపు కొట్టారన్నారు. జగన్‌రెడ్డి పనికిరాని బటన్లు నొక్కి పేద ప్రజల జీవితాలను రోడ్డున పడేశారని ఆరోపించారు. చంద్రబాబును గెలిపించుకుని రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళతామన్నారు. కార్యక్రమంలో మొహిద్దీన్, అజ్గర్ అలీ, కోటేశ్వరరావు, శోభన్‌బాబు పాల్గొన్నారు.

ట్రైనీ ఐపీఎస్‌లకు ఎన్నికల విధులపై అవగాహన

గుంటూరు జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్ అధికారులకు జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ ఎన్నికల ప్రక్రియలో అనుసరించాల్సిన విధివిధానాలు, చేపట్టవలసిన భద్రతా చర్యల గురించి, ఎస్ఎస్‌టీ చెక్ పోస్టుల వద్ద, వాహనాల తనిఖీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అదేవిధంగా ఎన్నికల మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్ గురించి వివరించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి మంగళగిరి ఖాజా టోల్ గేట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించే పోలీసు అధికారుల పని తీరును పరిశీలించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ రూల్స్, ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణకు తీసుకోవలసిన చర్యలు, చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను గురించి జిల్లాకు వచ్చిన ట్రైనీ ఐపీఎస్ అధికారులకు వివరించారు. ఎన్నికల సమయంలో శాంతి భద్రతల నిర్వహణ, ప్రవర్తనా నియమావళి అమలు, ఎన్నికలు ప్రశాంతంగా, సాఫీగా సాగేలా అనుసరించాల్సిన భద్రత, బందోబస్తు గురించి, కేంద్ర సాయుధ పోలీసు బలగాల అవసరం, మోహరింపు, ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ, ఓటర్లులను ప్రలోభాలకు గురిచేసే అక్రమ మద్యం, డబ్బులు తదితర భద్రత సంబంధిత అంశాల గురించి ట్రైనీ ఐపీఎస్ అధికారిణులకు జిల్లా ఎస్పీ వివరించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ అధికారి అయిన మనోజ్ హెగ్డే, స్పెషల్ బ్రాంచ్ సిఐ వెంకటరావు, ఇతర ముఖ్య అధికారులు పాల్గొన్నారు.



ట్రైనీ ఐపీఎస్‌లకు ఎన్నికల విధులపై అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ తుషార్‌డూడీ

పోస్టల్ బ్యాలెట్ ద్వారా జేసీ ఓటు హక్కు వినియోగం



ఓటు హక్కు వినియోగించుకొన్న జేసీ రాజకుమారి, ఆర్వో రాజ్యలక్ష్మి

గుంటూరు, మే 9 (ఆంధ్రజ్యోతి): జాయింట్ కలెక్టర్, మంగళగిరి నియోజకవర్గం ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజకుమారి గణియా పోస్టల్ బ్యాలెట్ ద్వారా తన ఓటు హక్కుని వినియోగించుకొన్నారు. ఎన్నికల తేదీన మంగళగిరి నియోజకవర్గంలో విధులు నిర్వహించాల్సి ఉండటంతో ఆమె గురువారం తన ఓటు ఉన్న గుంటూరు పశ్చిమ ఫెసిలిటేషన్ సెంటర్ (ప్రభుత్వ మహిళ కళాశాల)కు వచ్చి ఓటు హక్కు వినియోగించుకొన్నారు. జాయింట్ కలెక్టర్‌తో పాటు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్, పశ్చిమ రిటర్నింగ్ అధికారి రాజ్యలక్ష్మి కూడా పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారు.

ఘనంగా మహారాణా ప్రతాప్ జయంతి

గుంటూరు(తూర్పు), మే 9 : స్థానిక బృందావన్ గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళా వేదికగా గురువారం రాష్ట్ర బొందిలి సంఘం అధ్యక్షుడు కె శంకర్ సింగ్ ఆధ్వర్యంలో మహారాణా ప్రతాప్ సింగ్ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో రామరాజు ఫౌండేషన్ వ్యవస్థాపకులు రామరాజు శ్రీనివాస్ సభాధ్యక్షత వహించగా కుమార్ శేఖర్ సభా పరిచయం చేశారు. టీడీపీ నాయకుడు డొక్కా మాణిక్య వరప్రసాదు, ఆత్మీయ అతిథులుగా విశ్రాంత అడిషనల్ ఎస్పీ భూపాల్ సింగ్, నూతలపాటి తిరుపతయ్య, వక్తలుగా మహీందర్ సింగ్, శిండే లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. తొలుత కార్యక్రమాలను ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సి.హెచ్.మస్తానయ్య జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. డాక్టర్ ఎస్.దేవి దయానంద్ సింగ్‌ను, టీటీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన భగవద్గీత పోటీలలో అవార్డు సాధించిన కర్నూలుకు చెందిన బొందిలి నిత్య శ్రీ హర్షిణి, భువనశ్రీలను ఘనంగా సత్కరించారు. రాష్ట్ర బొందిలి సంఘం ఉపాధ్యక్షులు క్షత్రి ధర్మనారాయణ సింగ్ పాల్గొన్నారు.

ఎన్డీయే కూటమి అభ్యర్థుల విజయానికి బ్రాహ్మణులు కృషి చేయాలి

● గుంటూరు లోక్‌సభ టీడీపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్



ఎన్‌డీఏ కూటమి అభ్యర్థి పెమ్మసానిని కలిసిన సతీష్‌శర్మ

గుంటూరు, మే 9: ప్రజా సంక్షేమం, రాష్ట్రాభివృద్ధి కోసం వచ్చే ఎన్నికల్లో ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి బ్రాహ్మణుల మద్దతు, కృషి అవసరమని గుంటూరు లోక్‌సభ స్థానం కూటమి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. వైసీపీకి రాజీనామా చేసి టీడీపీలో చేరిన కోనూరు సతీష్ శర్మ మర్యాదపూర్వకంగా డాక్టర్ పెమ్మసానిని మంగళగిరిలోని స్వగృహంలో గురువారం కలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బ్రాహ్మణ కార్పొరేషన్‌ను పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడుకు బ్రాహ్మణులంటే ఎనలేని గౌరవమని, బ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అని గుర్తు చేశారు. టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి మేనిఫెస్టోలో బ్రాహ్మణ జాతికి మంచి మేలు జరగబోతోందని, తిరుమలతో పాటు అన్ని దేవాలయాలలో ట్రస్ట్ బోర్డు సభ్యులుగా బ్రాహ్మణులకు అవకాశం కల్పిస్తున్నారని స్పష్టం చేశారు. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయాలలో కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సతీష్‌శర్మ మాట్లాడుతూ ఎన్‌డీఏ కూటమి అభ్యర్థుల విజయానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పెమ్మసానిని కలిసిన వారిలో టీడీపీ నేత పాటిబండ్ల విజయ్, సంతోష్ శర్మ, అనిల్ పాల్గొన్నారు.



తాడిశెట్టి మురళీ సమక్షంలో టీడీపీలో చేరిన కార్యకర్తలు

ప్రజా సంక్షేమం, అభివృద్ధే టీడీపీ కూటమి లక్ష్యం

● టీడీపీ నేత తాడిశెట్టి మురళీమోహన్

గుంటూరు, మే 9 : రాష్ట్రంలో ప్రజా సంక్షేమం, అభివృద్ధే టీడీపీ కూటమి లక్ష్యం అని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి, ప్రత్తిపాడు ఎన్నికల కో ఆర్డినేటర్ తాడిశెట్టి మురళి మోహన్ అన్నారు. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శ్రీకృష్ణతులసినగర్‌లో తాడిశెట్టి రామారావు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున వైసీపీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలు తాడిశెట్టి మురళి మోహన్ సమక్షంలో టీడీపీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి ఆయన సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మురళి మోహన్ విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు దుర్మార్గపు ప్రభుత్వం నుంచి విముక్తి కలిగే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఐదేళ్ళ పాలనలో అభివృద్ధి ప్రక్కన పెట్టి, వైసీపీ నేతలు అందినకాడికి దండుకుంటున్నారని మురళి ధ్వజమెత్తారు. రాష్ట్రానికి ఒక్క నూతన పరిశ్రమ రాకపోగా ఉన్న పరిశ్రమలను తరిమికొట్టి యువతకు ఉద్యోగావకాశాలు లేకుండా చేశారని విమర్శలు గుప్పించారు. ప్రతి ఆంధ్రుడు వైసీపీ ప్రభుత్వాన్ని గద్దెదించడమే లక్ష్యంగా ఓటు అనే ఆయుధంతో గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. రాష్ట్రంలో తిరిగి టీడీపీ కూటమి అధికారంలోకి రావాలని కోరుకుంటున్నట్లు తాడిశెట్టి పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ధనలక్ష్మి, శివన్నారాయణ, తిరుపతమ్మ, రాంబాబు, శ్రీను, మనీ, అమర్నాథ్, గోపి, అనుష, సాయి, కిరణ్, వంశీ, పద్మ, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కోడ్ ఉల్లంఘణ

● ఇంటి గేట్‌లకు సిద్ధం స్టిక్కర్లు వేస్తున్న వైనం

● పట్టించుకోని విజిలెన్స్ టీమ్‌లు

గుంటూరు, మే 9 : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా కొందరు వైసీపీ కార్యకర్తలు రెచ్చిపోతున్నారు. తమకు నిబంధనలు పట్టవంటూ ఇంటింటికి సీఎం జగన్ ఫొటోతో కూడిన సిద్ధం స్టిక్కర్లను అంటిస్తూ యథేచ్ఛగా కోడ్‌ను ఉల్లంఘిస్తున్నారు. అయినప్పటికీ అధికార యంత్రాంగం చర్యలు తీసుకోకపోవటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో నగరంలోని అమరావతి రోడ్డు, ఏటీ అగ్రహారం, చుట్టుగుంట, శ్రీనివాసరావుపేట ప్రాంతాల్లో వైసీపీ శ్రేణులు యథేచ్ఛగా కోడ్ ఉల్లంఘిస్తున్నారు. సీఎం జగన్ ఫొటోతో ఉన్న సిద్ధం స్టిక్కర్లను ఇంటింటికి అతికిస్తున్నారు. కోడ్ ఉల్లంఘనలపై ప్రత్యేకంగా నియమించిన విజిలెన్స్ బృందాలు కనీసం పట్టించుకోకపోవటంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కొందరు ఇళ్ళకు అంటించొద్దని వారించటంపై కూడా అక్కడక్కడ వైసీపీ కార్యకర్తలతో ఘర్షణ పరిస్థితులు నెలకొంటున్నాయి. అధికార యంత్రాంగం ఇప్పటికైనా చర్యలు తీసుకోవాలని ప్రతిపక్ష పార్టీల నాయకులు కోరుతున్నారు.



ఇంటి బయట గోడలకు అతికించిన సిద్ధం స్టిక్కర్లు

టీడీపీలో చేరిన నేతపై వైసీపీ నాయకుల దాడి

గుంటూరు, మే 9 : వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిన సంగడిగుంటకు చెందిన వాక వీరారెడ్డి, ఆయన భార్య వాణిలపై వైసీపీ వర్గీయులు దాడి చేశారు. పోలీసులు, స్థానికుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. సంగడిగుంటకు చెందిన వాకా వీరారెడ్డి వైసీపీని వీడి రెండు రోజుల క్రితం టీడీపీలో చేరారు. పార్టీలో చేరిన తర్వాత వీరారెడ్డి తూర్పు టీడీపీ అభ్యర్థి నసీర్ అహ్మద్‌తో కలిసి సంగడిగుంటలో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అదే ప్రాంతానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ కార్పొరేటర్ మద్దిరెడ్డి జగన్మోహన్‌రెడ్డి ఇటీవల వైసీపీలో చేరారు. తమ ప్రాంతంలో టీడీపీలో చేరడమే గాక ఎన్నికల ప్రచారం నిర్వహిస్తావా అంటూ గురువారం జగన్మోహన్ రెడ్డి, ఆయన కుమారుడు చంద్రశేఖర్ రెడ్డి అలాగే అంజిరెడ్డి తోపాటు మరో 50 మంది గురువారం వీరారెడ్డి ఇంటిపై దాడి చేసి దౌర్జన్యం చేసినట్లు బాధితురాలు వాణి లాలాపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. పోలీసులు తొలుత ఫిర్యాదు తీసుకునేందుకు నిరాకరించారు. అయితే విషయం ఈస్ట్ ఏఎస్పి నచికేత్ షెల్కే దృష్టికి వెళ్లడంతో ఆయన ఆదేశాల మేరకు లాలాపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులపై వైసీపీ నేతల దాడి

గుంటూరు, మే 9 : ఓటర్లకు డబ్బులు పంచుతున్నారనే అనుమానంతో ఇద్దరు విద్యార్థులపై వైసీపీ నాయకులు ముకుమ్మడిగా దాడికి పాల్పడిన ఘటనపై అరండల్‌పేట పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం రాత్రి రాజీవ్ గాంధీనగర్‌లో శారదా కాలనీ 12వ లైన్ కి చెందిన చింతల దుర్గాప్రసాద్, అతని స్నేహితుడు వెళుతుండగా ఓటర్లకు డబ్బులు పంచుతున్నారని అనుమానించిన వైసీపీ నాయకుడు, మాజీ కార్పొరేటర్, ప్రస్తుత కార్పొరేటర్ తండ్రి అయిన మల్లవరపు రవిరాజు అలియాస్ అగ్గిపెట్ట రాజు అదేవిధంగా వైసీపీ నాయకులు శ్రీను నాయక్, చిన అయ్యులు, పెద అయ్యులు, రవితేజ తదితరులు విద్యార్థులను పట్టుకుని చితక్కొట్టారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి వెళ్ళితీసుకొచ్చారు. వారి వద్ద ఎటువంటి డబ్బులు లేకపోవడంతో బాధితుడు దుర్గాప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.



మంగళగిరి టిడ్కో కాలనీలో ట్యాంకర్ల ద్వారా తాగునీటిని సరఫరా చేస్తున్న దృశ్యం

సేవకు.. సలాం

- మంగళగిరిలో లోకేశ్ పలు సేవా కార్యక్రమాలు
- అంచెలంచెలుగా విస్తృతం
- విజయవంతంగా నిర్వహణ

మంగళగిరి, మే 9: లోకేశ్ సేవలు నియోజకవర్గంలో పెళ్లికానుకలతో ఆరంభమయ్యాయి. ఈ సేవా కార్యక్రమాలు ఆ తరువాత అంచెలంచెలుగా విస్తృతమయ్యాయి. మాదకద్రవ్యాల నుంచి యువతను కాపాడి వారికి మంచి జీవితాలను అందించే లక్ష్యంతో మంగళగిరి, తాడేపల్లి ప్రాంతాలలో లోకేశ్ ఉచిత క్రీడా ప్రాంగణాలను ఏర్పాటుచేయించారు. ఈ క్రీడా ప్రాంగాణాలలో వాకింగ్ ట్రాక్‌లు, క్రికెట్ గ్రౌండ్లు, ప్రాక్టీస్ క్రికెట్ నెట్లు, వాలీబాల్ కోర్టులు, బాడ్మింటన్ కోర్టులు, ఓపెన్ జిమ్, యోగాకేంద్రాలు, చిన్నపిల్లల ఆటస్థలాలను వేర్వేరుగా ఏర్పాటుచేయించారు. యువతను ఉత్సాహపరిచేందుకు ప్రతి ఏడాది ఈ క్రీడా ప్రాంగణాలలో క్రికెట్ టోర్నమెంట్లు, వాలీబాల్, బాడ్మింటన్ టోర్నమెంట్లను నిర్వహించి వారికి ప్రోత్సాహక బహుమతులను పెద్దఎత్తున అందజేస్తున్నారు. అలాగే నియోజకవర్గంలో ఇప్పటివరకు 240 క్రికెట్‌కిట్లను పంపిణీ చేయించడంతోపాటు 152 మందికి వాలీబాల్ కిట్లు, మరో 185 మందికి బాడ్మింటన్‌కిట్లను ఉచితంగా పంపిణీ చేయించారు.

జలధార

జలధార కార్యక్రమం కింద నియోజకవర్గంలోని మంగళగిరి ఎమ్మెస్సెస్ భవన్, దుగ్గిరాల మండలం చుక్కపల్లివారిపాలెం, తాడిబోయినవారిపాలెం, తాడేపల్లి రూరల్ మండలం కుంచనపల్లి, తాడేపల్లి టౌన్ సలాం సెంటర్, మహానాడు ఏరియాలలో ఉచిత తాగునీటి ప్లాంట్లను ఏర్పాటుచేయించారు. అలాగే నియోజకవర్గంలో రోజుకు మూడేసి వాటర్ ట్యాంకులను నిర్విరామంగా నిర్వహిస్తూ ఒక్కొక్క ట్యాంకర్ ద్వారా రోజుకు ఏడునుంచి తొమ్మిది ట్రిప్పుల వంతున వేయిస్తూ ప్రజలకు తాగునీటిని పంపిణీ చేయిస్తున్నారు.



మంగళగిరి అన్నాక్యాంటీన్‌లో పేదలకు అన్నదానం చేస్తున్న టీడీపీ నాయకులు

లక్ష్మీనరసింహ గోల్డ్‌స్మిత్ సొసైటీ ఏర్పాటు

మంగళగిరిలో స్వర్ణకార వృత్తిదారులు ఎక్కువగా వుండడంతో వారి సంక్షేమం కోసం లోకేశ్ లక్ష్మీ నరసింహ గోల్డ్‌స్మిత్ సొసైటీని ఏర్పాటు చేయించారు. ఈ సొసైటీ ద్వారా 236 మందికి ఉచిత ఆరోగ్య బీమాను అందిస్తూ 73 మందికి గోల్డ్ వేయింగ్ మిషన్‌లు, మరో తొమ్మిదిమందికి హ్యాండ్ కటింగ్ మిషన్లు, ఇంకో 58 మందికి బంగారాన్ని కరిగించే మిషన్లు, ఇద్దరికి డెస్కులను ఉచితంగా పంపిణీ చేయించారు.

చేనేతకు చేయూత

2023 మే 13న ఈ ప్రారంభమైన ఈ పథకం కింద ఇప్పటివరకు 883 మందికి నూలు వడికే రాట్నాలను ఉచితంగా పంపిణీ చేయించారు. అంతేకాకుండా వీవర్స్‌శాలలను ఏర్పాటుచేసి టాటా తవేరియా సంస్థ సౌజన్యంతో నేత కార్మికులకు ఆధునిక డిజైన్‌లలో ఉచితంగా శిక్షణను ఇప్పించి ఆధునిక మగ్గాలపై నేత నేయించడం ద్వారా అత్యంత నాణ్యమైన చేనేత వస్త్రాలను తయారుచేయిస్తున్నారు. వీటికి అంతర్జాతీయంగా మార్కెటింగ్ సౌకర్యాన్ని కల్పిస్తూ చేనేతలకు మెరుగైన జీవితాలను అందించేందుకు విశేషంగా కృషిచేస్తున్నారు.

యువ

రాష్ట్రంలో 2019 తరువాత నిరుద్యోగ సమస్య రోజుజోరుకు తీవ్రమవుతుండడంతో సాధ్యమైనంత ఎక్కువమందికి ఉపాధిని కల్పించాలనే లక్ష్యంతో లోకేశ్ యువ అనే సరికొత్త కార్యక్రమాన్ని ఆరంభించారు. హైదరాబాదులోని ప్రముఖ ట్రైనింగ్ సెంటరుతోపాటు మంగళగిరిలోని టీడీపి జాతీయ కార్యాలయంలో యువతకు సాఫ్ట్‌వేర్‌రంగంలో ఉచితంగా శిక్షణు ఇప్పించి వివిధ కంపెనీలలో వారికి ఉపాధిని కల్పిస్తున్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికి సుమారు 600 మందికి శిక్షణను ఇప్పించారు.

క్రిస్మస్, ఉగాది కానుకల పంపిణీ

2020 డిసెంబరు 25న ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి ఇప్పటి వరకు మూడు వేలమంది పాస్టర్లకు క్రిస్మస్ సందర్భంగా నూతన వస్త్రాలను అందజేశారు. అలాగే 2022 నుంచి ప్రతియేటా ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని హిందూ దేవాలయాలలోని పూజారులు సుమారు రెండువేలమందికి నూతన వస్త్రాలను పంపిణీ చేయించారు. నియోజకవర్గంలోని మసీదులలో పనిచేసే ఇమామ్‌లు, మౌజాన్‌లకు 2022 నుంచి ఇప్పటివరకు సుమారు 560 మందికి రంజాన్ తోఫాలను అందజేయించారు.

ఇతోధికంగా ఆర్థికసాయాల అందజేత

నియోజకవర్గంలో పలు కుటుంబాలకు లోకేశ్ ఇతోధికంగా ఆర్థికసాయాలను అందజేస్తూవచ్చారు. ఇప్పటివరకు సుమారు 2326 మందికి ఆర్థికసాయాలను అందించారు. నేతన్నలకు కరోనా సమయంలో సుమారు 1600 మందికి నిత్యావసర సరుకులను పంపిణీ చేయించారు. భారీ వర్షాలు, వరదల సందర్భాలలో సుమారు 500 కుటుంబాల వారికి భోజనాలను ఏర్పాటుచేయించడంతోపాటు వారికి నిత్యావసర సరుకులను పంపిణీ చేయించారు. అలాగే, మంగళగిరిలో పనిచేస్తున్న మునిసిపల్ వర్కర్లు సుమారు 2250 మందికి ప్రభుత్వం జీతాలను చెల్లించని సమయాలలో వారందరికీ నిత్యావసర సరుకులను పంపిణీ చేయించి ఆదుకున్నారు. కృష్ణానది వరదల సమయంలో కూడ సుమారు 450 మంది మత్స్యకారులకు కూడ నిత్యావసర సరుకులను ఉచితంగా పంపిణీ చేయించారు.

పోస్టల్ బ్యాలెట్ 84.55 శాతం

- 20,399 మంది ఓటు హక్కు వినియోగం

గుంటూరు, మే 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఐదురోజుల పాటు జరిగిన పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌లో 20,399 మంది ఓటు హక్కుని వినియోగించుకొన్నారు. దీనిని పరిగణనలోకి తీసుకొంటే 84.55 శాతం మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఉద్యోగులు, అత్యవసర సేవల్లో పనిచేసే వారు ఓటుహక్కుని వినియోగించుకొన్నట్లు అయింది. జిల్లాలో మొత్తం 24,125 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. వీరికి తోడు 7, 8, 9 తేదీల్లో స్పాట్ పీబీలు మంజూరు కూడా చేశారు. కాగా గురువారం పోస్టల్ బ్యాలెట్‌కు తాడికొండ ఫెసిలిటేషన్ కేంద్రంలో 148, మంగళగిరి కేంద్రంలో 179, పొన్నూరు సెంటర్‌లో 101, తెనాలి ఫెసిలిటేషన్ కేంద్రంలో 193, ప్రత్తిపాడు కేంద్రంలో 107, గుంటూరు పశ్చిమలో 114, గుంటూరు తూర్పులో 145 పోస్టల్ బ్యాలెట్ వేయడం జరిగింది. కాగా గురువారం గుంటూరు పశ్చిమ ఫెసిలిటేషన్ సెంటర్‌లో ఇదివరకే ఫారం-12 ఇచ్చి పోస్టల్‌బ్యాలెట్ మంజూరైన వారు ఓటు వేయడానికి రాగా బ్యాలెట్ పత్రాలు అయిపోయానని, మీ ఓటు ఎక్కడ ఉందో అక్కడికి వెళ్లాలని చెప్పారు. దాంతో ఆయా ఉద్యోగులు నిరాశకు గురయ్యారు. తమ ఓట్లు శ్రీకాకుళం, చిత్తూరు జిల్లాల్లో ఉన్నాయని, అక్కడికి ఇప్పటికిప్పుడు ఎలా వెళ్లి ఓటు వేయాలని ఆవేదన వ్యక్తం చేశారు.

కూటమి.. దూకుడు

అమరావతి రాజధాని కేంద్రంగా ఉన్న గుంటూరు లోక్‌సభ స్థానం పరిధిలో ఈ పర్యాయం కూటమి అభ్యర్థులు వైసీపీ అభ్యర్థులను వణికిస్తున్నారు. ముఖ్యంగా గుంటూరు లోక్‌సభ స్థానం ఎన్నికల బరిలో నిలిచిన టీడీపీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ప్రభంజనాన్ని తట్టుకోలేక వైసీపీ ఎంపీ అభ్యర్థి పోలింగ్ తేదీకి కొద్ది రోజులు ముందే కాడి కింద పడేశారు. వైసీపీ ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య తొట్టతొలుత పోటీకి నిరాకరించినప్పటికీ సీఎం జగన్ వత్తిడితో అయిష్టంగా అడుగులు వేస్తున్నారు. ఇప్పటికే ఇద్దరు అభ్యర్థులను తొలుత ప్రకటించి వారు తప్పుకోవటంతో రోశయ్యను బలవంతంగా బరిలో దించారు. గత ఎన్నికల్లో వైసీపీ గాలిలో కూడా ఈ లోక్‌సభ స్థానం నుంచి టీడీపీ విజయపతాకం ఎగురవేసింది. దీంతో టీడీపీ ఎంపీ అభ్యర్థి పెమ్మసాని ఈసారి గెలుపు కోసం కాకుండా అత్యధిక మెజార్టీ సాధించాలనే ధ్యేయంతో ఎమ్మెల్యే అభ్యర్థుల సమన్వయంతో దూసుకుపోతున్నారు.

- గుంటూరు లోక్‌సభ స్థానంలో క్లీన్ స్వీప్ దిశగా అడుగులు
- పలు అసెంబ్లీ నియోజకవర్గాల్లో మెజార్టీ పైనే దృష్టి
- వైసీపీ అభ్యర్థులను చుట్టుముడుతున్న రాజధాని సెగ
- పెమ్మసాని ప్రభంజనంతో వైసీపీ ఎంపీ అభ్యర్థి డీలా
- అత్యధిక మెజార్టీ ధ్యేయంగా లోకేశ్ కృషి
- రెండు ఎస్సీ నియోజకవర్గాల్లోనూ సైకిల్ హవా
- రెండు దశాబ్దాల తరువాత తూర్పు, పశ్చిమలో టీడీపీ జోరు



నారా లోకేశ్



పెమ్మసాని చంద్రశేఖర్



ధూళిపాళ్ల నరేంద్రకుమార్



నసీర్ అహ్మద్



గల్లా మాధవి



తెనాలి శ్రావణ్‌కుమార్



బి.రామాంజనేయులు

గుంటూరు, మే 9(ఆంధ్రజ్యోతి): గత ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం నుంచి ఎన్నికల బరిలోకి దిగి వైసీపీ గాలిలో ఓటమిని చవిచూసిన యువనేత నారా లోకేశ్ ఈ పర్యాయం అదే నియోజకవర్గం నుంచి మంచి మెజార్టీ సాధించి రికార్డు సృష్టించాలనే ధ్యేయంతో ఈ ఐదేళ్ళుగా అక్కడ బలమైన పునాదులు వేసుకొని పనిచేస్తూ వచ్చారు. లోకేశ్ గెలుపును ఎన్నికల ఫలితాలకు ముందే గుర్తించిన వైసీపీ అధిష్ఠానం అక్కడ తమ పార్టీ తరఫున అభ్యర్థి ఎంపిక విషయంలో ఎంతో తత్తరపాటుకు గురైంది. వరుసగా రెండు పర్యాయాలు ఈ నియోజకవర్గం నుంచి గెలుపొందిన వైసీపీ ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డిని మార్చి కొత్త ప్రయోగం చేస్తోంది. ఆళ్ళకు బదులు ఇద్దరు ముగ్గురు పేర్లు పరిశీలనలోకి తీసుకొచ్చి వారి సత్తా చాలదని చివరకు ఓ మహిళకు టికెట్ ఇచ్చారు. రాజకీయాలకు కొత్తయిన ఆ యువతి లోకేశ్ స్పీడ్‌ను తట్టుకోలేకపోతోంది. ఎలాగైనా లోకేశ్‌ను ఓడించాలని యావత్తు వైసీపీ అధిష్ఠానం అక్కడే మోకరిల్లి కుయుక్తులు పన్నుతున్నా పారటం లేదు. ఆఖరికి పోస్టల్ బ్యాలెట్ ఓటుకు రూ.ఐదు వేలు ఇచ్చి ఉద్యోగులను లోబరుచుకోవాలని చేసిన ప్రయత్నాలు కూడా ఫలించలేదు.

రెండు ఎస్సీ నియోజకవర్గాల్లోనూ టీడీపీ హవా....

గుంటూరు లోక్‌సభ స్థానం పరిధిలోని ప్రత్తిపాడు, తాడికొండ ఎస్సీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈసారి పచ్చ జెండా ఎగిరే పరిస్థితి కనిపిస్తోంది. ముఖ్యంగా రాజధాని ప్రాంత నియోజకవర్గమైన తాడికొండలో టీడీపీ అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్ గెలుపు ఖాయమని చెబుతున్నారు. కళకళలాడే అమరావతి తమ కళ్ళ ముందే శ్మశానంగా మారటంతో ఆ ప్రాంత ప్రజలు ఎంతో ఆగ్రహంతో ఉన్నారు. దీని ప్రభావం ఉమ్మడి గుంటూరు జిల్లాలోని అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల్లో కూడా కనిపిస్తోంది. ప్రత్తిపాడు సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న మాజీ హోంమంత్రి మేకతోటి సుచరిత అక్కడ గెలవలేననే భయంతో తాడికొండకు వలస వచ్చారు. దీంతో ఆమె పట్టులేని చోట ఉనికిని చాటుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు. అలాగే ప్రత్తిపాడు ఎస్సీ నియోజకవర్గం నుంచి బరిలోకి దిగిన మాజీ కలెక్టర్ బూర్ల రామాంజనేయులు గెలుపు కోసం కాకుండా మంచి మెజార్టీతో విజయం సాధించే దిశలో పయనిస్తున్నారు. ఆయనకు ఈ నియోజకవర్గం కొత్త అయినప్పటికీ ముందుగానే ఆయన అభ్యర్థిత్వం ఖరారు కావటంతో నియోజకవర్గంలో గతంలో ఏ ఎస్సీ అభ్యర్థి మమేకం అవనంతగా అయ్యారు. నియోజకవర్గం అంతటా ఇప్పటికే నాలుగైదు పర్యాయాలు విస్తృతంగా పర్యటించారు. కొత్తవారిని పార్టీలోకి చేర్చుకోవటంలోనూ, పార్టీలో ఉండి యాక్టివ్‌గా లేని వారిని కూడా పనిచేసేలా చేయటంలోనూ ఆయన చొరవ చూపారు. వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక కూడా ఆయనకు కలిసొచ్చింది. గతంలో వైసీపీ సీటు మాల సామాజికవర్గానికి ఇచ్చేవారు. ఈ పర్యాయం ఆ ఆనవాయితీని పక్కన పెట్టి మాదిగ సామాజికవర్గానికి వ్యక్తికి, పైగా కృష్ణా జిల్లాకు చెందిన ఓ చోటా నేతను ప్రత్తిపాడుకు వలస తీసుకురావటంతో వైసీపీ శ్రేణులతో పాటు మాల సామాజికవర్గం పార్టీ శ్రేణులు కూడా గుర్రుగా ఉండి కాడి కింద పడేశారు. వైసీపీలో కీలకనేతగా వ్యవహరించిన మాజీ ఎమ్మెల్యే రావి వెంకటరమణను పార్టీలో చేర్చుకోవటం కూడా రామాంజనేయులుకు కలిసొచ్చింది.

ఆరోసారి అసెంబ్లీలో అడుగు పెట్టే దిశలో ధూళిపాళ్ళ

పొన్నూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో నిలిచిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆరోసారి చట్టసభలో అడుగుపెట్టి తన గళం వినిపించటం ఖాయమనిపిస్తుంది. గత ఎన్నికల్లో వైసీపీ గాలిలో ఓడినప్పటికీ ప్రతిపక్షం ఎన్ని కష్ట నష్టాలకు గురిచేసినా... ఆఖరికి అకారణంగా జైలుకు పంపినా వెరవకుండా అధికార పార్టీపై పోరాటం చేశారు. ముఖ్యంగా అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే రోశయ్య అరాచకాలను ఎప్పటికప్పుడు అడ్డుకునే ప్రయత్నం చేశారు. అధికారంలో లేకపోయినప్పటికీ ఈ ఐదేళ్ళ పాటు నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులకు అండగా నిలిచి నేనున్నాననే భరోసా కల్పించారు. పైగా వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపిక కూడా ఆయనకు కలిసొచ్చింది. మంత్రి అంబటి రాంబాబు సోదరుడు అంబటి మురళీకృష్ణను బరిలోకి దించారు. కేవలం కులం కార్డుతో వైసీపీ లబ్ధి పొందాలని భావించినప్పటికీ జనసేన పొత్తుతో బరిలోకి దిగిన నరేంద్ర ఏకంగా తన నియోజకవర్గానికి జనసేన అధినేత పవన్‌కళ్యాణ్‌ను రప్పించి ప్రచారం నిర్వహించటంతో అంచనాలు తారుమారయ్యాయి. నరేంద్రకు ఓటేస్తే పవన్ కళ్యాణ్‌కు ఓటు వేసినట్టేనని కాపు సామాజికవర్గం భావిస్తూ కూటమి అభ్యర్థికే జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారు.

తెనాలిలో నాదెండ్ల మనోహర్‌కు నీరాజనాలు...

ఎన్‌డీఏ కూటమి పొత్తులో భాగంగా తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన తరుపున బరిలోకి దిగిన మాజీ స్పీకర్ నాదెండ్ల మనోహర్ గెలుపు గుర్రంపై స్వారీ చేస్తున్నారు. గతంలో కాంగ్రెస్ తరపున రెండుసార్లు తెనాలి నుంచి ఆయన గెలుపొంది అప్పట్లో స్పీకర్‌గా ఆయన తెనాలి పట్టణాభివృద్ధిలో చెరగని ముద్ర వేసుకున్నారు. సౌమ్యుడు, మృదు స్వభావిగా పేరున్న మనోహర్‌ను గెలిపించుకునేందుకు టీడీపీ శ్రేణులు కూడా ఎంతో పట్టుదలతో కృషి చేస్తున్నారు. ముఖ్యంగా ఆ సీటును జనసేన కోసం త్యాగం చేసిన మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కూడా మనోహర్ విజయం కోసం మనస్ఫూర్తిగా పనిచేస్తున్నారు. పైగా తనకు కుడిభుజంగా వ్యవహరిస్తున్న నాదెండ్ల మనోహర్‌ను మంచి మెజార్టీతో గెలిపించుకునేందుకు పవన్ కళ్యాణ్ కూడా ఈ నియోజకవర్గంలో ప్రచార కార్యక్రమం నిర్వహించారు.

గుంటూరు తూర్పు, పశ్చిమలలో టీడీపీ జోరు...

ఇంచుమించు రెండు దశాబ్దాల తరువాత గుంటూరు నగరంలోని రెండు నియోజకవర్గాలను టీడీపీ చేజిక్కించుకునేలా పరిస్థితులు అనుకూలించాయి. తెలుగుదేశంకు కంచుకోటగా ఉన్న పశ్చిమ నియోజకవర్గంలో గెలుపు గురించి ఆలోచించాల్సిన విషయం లేదు. గత ఎన్నికల్లో కూడా లోక్‌సభ స్థానం పరిధిలోని ఏడు నియోజకవర్గాలకు గాను ఆరు నియోజకవర్గాలు వైసీపీ పరం కాగా పశ్చిమ నియోజకవర్గం మాత్రం చెదరని కోటగా నిలిచి పచ్చజెండా ఎగిరింది. సామాజిక అంశం నేపథ్యంలో తూర్పు నియోజకవర్గానికి చెందిన మద్దాళి గిరిని టీడీపీ పశ్చిమలో నిలిపి గెలిపించింది. ఈ పర్యాయం బీసీ సామాజికవర్గానికి చెందిన గళ్ళా (పిడుగురాళ్ళ) మాధవిని బరిలోకి దింపారు. ఆమె రాజకీయాలకు కొత్తయినప్పటికీ వ్యాపారవేత్త అయిన తన భర్త గళ్ళా రామచంద్రరావు సహకారంతో ప్రత్యర్థి ఎత్తులకు పై ఎత్తులు వేస్తూ ప్రచారంలో దూసుకుపోతూ విజయపదం వైపు పయనిస్తున్నారు. ఇక తూర్పు నియోజకవర్గంలో 1999 తరువాత తిరిగి ఈ ఎన్నికల్లో పచ్చజెండా ఎగరవేయగలమనే ధీమా టీడీపీలో వచ్చింది. గత ఎన్నికల్లో ఓటమిపాలైన నసీర్ అహ్మద్‌కే ఈ పర్యాయం కూడా టికెట్ ఇవ్వటంతో ఆయన పట్ల ఆ సామాజికవర్గంలో సానుభూతి కనపడుతోంది. పైగా ఎంపీగా తన గెలుపు ఎప్పుడో ఖాయమైందని ధీమాతో ఉన్న పెమ్మసాని తూర్పు నియోజకవర్గంలో కూడా టీడీపీ జెండా ఎగరవేసి తన సత్తా చాటుకోవాలని ధ్యేయంతో ఈ నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించారు. దీంతో పాటు సిట్టింగ్ ఎమ్మెల్యే ముస్తఫా కుటుంబీకులకే తిరిగి ఎమ్మెల్యే సీటు ఇవ్వటం కూడా నసీర్‌కు కలిసొచ్చింది. రెండు పర్యాయాలుగా ఎమ్మెల్యేగా కొనసాగుతున్న ముస్తఫా అవినీతి, అక్రమాలకు పాల్పడి సొంత పార్టీ శ్రేణుల్లో కూడా వ్యతిరేకత తెచ్చుకున్నారు. అందు వల్లే వైసీపీలో కీలకనేతగా వ్యవహరిస్తున్న మాజీ కార్పొరేటర్ షేక్ షౌకత్, ఆయన కుమార్తె డిప్యూటీ మేయర్ షేక్ సజీల వైసీపీని వీడి టీడీపీలో చేరి నసీర్ విజయం కోసం కృషి చేస్తున్నారు. అలాగే మాజీ ఎమ్మెల్యే నంబూరు సుభాని, గతంలో టీడీపీలో సీనియర్‌నేతగా వ్యవహరించి ప్రస్తుతం వైసీపీలో ఉన్న లాయర్ మొయినుద్దీన్ కూడా ఆ పార్టీకి గుడ్ బై చెప్పి టీడీపీలో చేరి తూర్పులో నసీర్ విజయం కోసం పనిచేస్తున్నారు.

పల్లె ప్రగతి.. పడక


- వైసీపీ పాలనలో ప్రాభవం కోల్పోతున్న పల్లెసీమలు
- ఐదేళ్లుగా గ్రామాల్లో అభివృద్ధి నిల్
- మౌలిక వసతుల కోసం ప్రజల ఇబ్బందులు
- త్రిశంకు స్వర్గంలో విలీన గ్రామాలు

పొన్నూరుటౌన్, మే 8: గత ఐదేళ్ల వైసీపీ పాలనలో పల్లె సీమలు పూర్తిగా ప్రాభవాన్ని కోల్పోయాయి. 2014- 19 తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు మంజూరు చేశారు. వందల కోట్ల రూపాయలతో ప్రధాన రహదారులతో పాటు అంతర్గత రహదారులను సైతం నిర్మించారు. గ్రామ ప్రజల కోసం అవసరమైన మౌలిక వసతులను కల్పించారు. రోడ్లు భవనాల శాఖ ద్వారా రూ.403 కోట్ల వ్యయంతో పొన్నూరు నియోజకవర్గంలో 142 కిలోమీటర్ల ప్రధాన రహదారులను అభివృద్ధి చేశారు. రూ.151 కోట్ల వ్యయంతో 125 కిలోమీటర్ల మేర రహదారులను నిర్మించారు. అంతేకాకుండా జాతీయ ఉపాధి హామీ పథకం నిధులతో గ్రామాలో అంతర్గత రహదారులను నిర్మించారు. రూ.17.60 కోట్ల వ్యయంతో శ్మశాన వాటికలను అభివృద్ధి చేశారు. గ్రామీణ మంచి నీటి సరఫరా శాఖ ద్వారా రూ.12.65 కోట్ల వ్యయంతో తాగు నీటి పథకాలను ఏర్పాటు చేసి ప్రజలకు మౌలిక వసతులను కల్పించారు. ఇవే కాకుండా 13 గ్రామ పంచాయితీలకు రూ.18.50 కోట్ల వ్యయంతో భవనాల నిర్మాణం. 34 అంగన్‌వాడీలకు సొంత భవనాలు సమకూర్చారు. పలు ప్రభుత్వ కార్యాలయాలకు భవనాలను నిర్మాంచారు. అయితే ఎన్నికల ముందు వైసీపీ ఇచ్చిన హామీలను నమ్మి ప్రజలు అధికారాని అప్పగించారు. అయితే అనాటి నుంచి గ్రామాల పురోగతి పూర్తిగా నిలిచిపోయింది.

వైసీపీ పాలనలో కానరాని అభివృద్ధి..

వైసీపీ ప్రభుత్వం 2019లో అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల ప్రగతిని పూర్తిగా విస్మరించింది. ఐదేళ్లలో పంచాయితీలకు ఒక రూపాయి నిధులు కేటాయించకపోగా కేంద్ర ప్రభుత్వం అందచేసే నిధులను సైతం పంచాయితీల నుంచి ప్రభుత్వం మళ్లించుకుంది. గ్రామాలకు రాష్ట్ర ప్రభుత్వం నిధులు కేటాయించకపోవటంతో ఐదేళ్లలో అరకొర పనులు తప్ప ఒక రహదారి కానీ, మురుగు కాల్వ కాని నిర్మించిన దాఖలాలు లేవు. పంచాయతీలు కరెంటు బిల్లులు చెల్లించాలంటే ఇంటి పన్నులు వసూళ్ల అయితే కానీ బిల్లులు చెల్లించలేని దుస్థితిలో ఉన్నాయి. బ్లీచింగ్, సున్నం వంటి వస్తువుల కొనుగోలుకు నిధులు లేక పంచాయతీలు ఎదురు చూడాల్సిన దుస్థితిలో ఉన్నాయి.

త్రిశంఖు స్వర్గంలో విలీన ప్రతిపాదిత గ్రామాలు పొన్నూరు పట్టణ విస్తరణ కోసం వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే 6 పంచాయితీలను పురపాలక సంఘంలో విలీనం చేయాలని ప్రతిపాదించింది. ఈ ప్రతిపాదనలను గ్రామ పంచాయితీలు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించారు. పంచాయతీలు కోర్టుకు వెళ్లడంతో ఈ ప్రతిపాదన ఆగిపోయింది. అయితే ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం మండల పరిషత్, పంచాయతీ రాజ్ నుంచి ఈ ప్రతిపాదిత గ్రామాలైన చింతలపూడి, వడ్డిముక్కల, ఆల్లూరు, కట్టెంపూడి, తాళ్లపాలెం, కసుక్రరు గ్రామాలను తొలగించారు. కసుక్రరు గ్రామం తిరిగి కోర్టు ఆదేశాలతో పంచాయితీ హోదాని దక్కించుకుంది. మిగిలిన ఐదు గ్రామాలు అటు పురపాలక సంఘంలో లేక ఇటు పంచాయితీ రాజ్ ఆధీనంలో లేకపోవటంతో వాటి పరిస్థితి త్రిశంకు స్వర్గంగా మారింది. ఈ ఐదేళ్ల నుంచి ఈ ఐదు పంచాయతీలకు ఎటువంటి నిధులు మంజూరు కాలేదు. పంచాయతీ రాజ్‌లో లేకపోవటంతో జాతీయ ఉపాధి హామీ పథకం కూడా అమలును నిలిపివేశారు. దీంతో ఈ పంచాయతీలో పాలన నానాటికి తీసికట్టుగా మారింది. గత ప్రభుత్వ హయాంలో అభివృద్ధి బాటపట్టిన పంచాయతీలు ఐదేళ్లుగా కునారిల్లుతున్నాయి.



పోలింగ్‌కు పక్కా ఏర్పాట్లు

- సీఈవోకు నివేదించిన కలెక్టర్

గుంటూరు, మే 9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అన్ని ఏర్పాటు చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఎం.వేణుగోపాల్ రెడ్డి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముకేష్ కుమార్ మీనాకు నివేదించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుంచి సీఈవో మీనా డీజీపీ హరీష్ కుమార్ గుప్తాతో కలిసి రాష్ట్రంలో మే 13వ తేదీన జరుగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లు, బందోబస్తు విస్తరణ ప్రణాళికలు తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులు, ఎస్పీలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పోలింగ్ నిర్వహణకు సంబంధించి సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించడం జరిగిందని, వారికి పూర్తిస్థాయిలో శిక్షణ ఇచ్చామన్నారు. మే 11వ తేదీన మూడవ ర్యాండమైజేషన్ ద్వారా పోలింగ్ సిబ్బందిని పోలింగ్ కేంద్రాలకు కేటాయించడం జరుగుతుందన్నారు. విభిన్న ప్రతిభావంతులకు, వృద్ధులకు పోలింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఓటర్ స్లిప్‌ల పంపిణీ పూర్తిచేయడం జరుగుతున్నదని, ఓటర్ జాబితా మార్క్‌డ్ కాపీలను సిద్ధం చేశామన్నారు.

జిల్లాలో 68 శాతం పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్ ఏర్పాటు చేస్తున్నామని, 372 క్రిటికల్ పోలింగ్‌స్టేషన్లలో వెబ్‌కాస్ట్‌తో మైక్రోఅబ్జర్వర్లను నియమిస్తున్నామన్నారు. ఈవియంల కమీషనింగ్‌పై పీవోలతోపాటు సెక్టార్ అధికారులకు పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. అభ్యర్థుల ఖర్చులను వ్యయపరిశీలకులు నిరంతరం పరిశీలించి నమోదుచేస్తున్నారని, ఇప్పటికే రెండుసార్లు వ్యయ పరిశీలకులు అభ్యర్థుల ఖర్చులను తనిఖీ చేశామన్నారు. మే 11వ తేదీ మూడోసారి ఇన్‌స్పెక్షన్ నిర్వహించనున్నారన్నారు. ఎన్నికలకు రోజు 72 గంటల ముందు జిల్లాలో ఇతర ప్రాంతాల వ్యక్తులు ఉండకుండా హోటల్స్, ఫంక్షన్ హాల్స్, ఇతర వసతి కేంద్రాల్లో తనిఖీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు.

ఐజి సర్వ శ్రేష్ఠ త్రిపాఠి, జిల్లా ఎస్పీ తుషార్ దూడి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలకు లా అండ్ ఆర్డర్, సెక్యూరిటికి సంబంధించి సాధారణ పోలింగ్ కేంద్రాలు, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలకు నిర్దేశించిన విధంగా బందోబస్తు కల్పించడానికి ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి ఎఫ్ఐఆర్‌లు రిజిస్టర్ చేయడం జరిగిందన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరం నుంచి అసిస్టెంట్ కలెక్టర్(ట్రైనీ) పవర్ స్వప్నిల్ జగన్నాథ్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ సహాయక రిటర్నింగ్ అధికారి భీమారావు, ఐటీ నోడల్ అధికారి రఘు, ఈవియం మేనేజ్‌మెంట్ నోడల్ అధికారి వేణుగోపాల్ పాల్గొన్నారు.



సీఈవో నిర్వహించిన వీసీకి హాజరైన కలెక్టర్, ఎస్పీ, ఇతర అధికారులు

వైసీపీ పాలనలో రాష్ట్రం దివాలా

● సంక్షేమం పేరుతో జగన్ లూటీ

● మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు



మేడికొండూరులో ప్రచారం చేస్తున్న మిర్చియార్డు మాజీ చైర్మన్ సుబ్బారావు

మేడికొండూరు, మే 9: వైసీపీ పాలనలో రాష్ట్రం పూర్తిగా దివాలా తీసిందని గుంటూరు మిర్చియార్డు మాజీ చైర్మన్ మన్నవ సుబ్బారావు చెప్పారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆయన స్థానిక టీడీపీ నాయకులతో కలసి మేడికొండూరులో గురువారం ప్రచారం చేశారు. ఈ సందర్భంగా మన్నవ సుబ్బారావు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో అన్ని వర్గాలు తీవ్రంగా నష్టపోయాయని, నిత్యావసర ధరల పెరుగుదలతో సామాన్యులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కరెంట్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీల పెరుగుదల, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలతో పాటు ఇంటిపన్ను, చెత్తపన్నుతో ప్రజలపై భారం మోపారని విమర్శించారు. మరోసారి వైసీపీని గెలిపిస్తే రాష్ట్రంలో సామాన్యులు బతికే పరిస్థితి ఉండదని చెప్పారు. రాజధాని కోసం అమరావతి రైతులు చేసిన త్యాగాన్ని అవహేళన చేసి, మూడు రాజధానుల పేరుతో రాష్ట్రానికి రాజధాని లేకుండా చేశాడని, రాజధాని ప్రాంతంలో నిర్మించిన రహదారుల్లో గ్రావెల్‌ను కూడా వైసీపీ నాయకులు దోచుకున్నారని ఆరోపించారు. చంద్రబాబు తిరిగి ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి తరఫున పోటీ చేస్తున్న గుంటూరు పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్‌లను గెలిపించాలని సుబ్బారావు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆచంట హరికృష్ణ, మేడికొండూరు సర్పంచ్ పూల నాగమణి, ఎంపీటీసీ సభ్యురాలు షేక్ ముంతాజ్ బేగం, టీడీపీ నాయకులు మొక్కపాటి నాగమల్లేశ్వరరావు, నెలకుదుటి రాఘవయ్య, సోపల్లి సుబ్బారావు, పాములపాటి శివ, దనేకుల బాబు, పాములపాటి అనూష, మందలపు సుజాత తదితరులు పాల్గొన్నారు.

● మేడికొండూరులో నిర్వహించిన ఎన్నికల ప్రచారం సందర్భంగా పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు మన్నవ సుబ్బారావు సమక్షంలో టీడీపీలో చేరారు. వారందరికీ పసుపు కండువా లు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారు ఎన్నికల్లో తెలుగుదేశం విజయానికి కృషి చేయాలని కోరారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో సత్తాచాటిన లైన్‌మన్



రాష్ట్రస్థాయి చాంపియన్‌షిప్ పరుగుపందెంలో సత్తాచాటిన లైన్‌మన్ నరేంద్రకు ప్రశంసాపత్రాన్ని, నగదు బహుమతిని అందిస్తున్న ఏపీ ట్రాన్స్‌కో అధికారులు

దుగ్గిరాల, మే 9: ఆంధ్రప్రదేశ్ విద్యుత్ కార్పొరేషన్స్ స్పోర్ట్స్ కౌన్సిల్ ఆధ్వర్యంలో జరిగిన రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పరుగుపందెంలో దుగ్గిరాల లైన్‌మన్ నరేంద్ర తనసత్తా చాటాడు. దుగ్గిరాలలో లైన్‌మన్‌గా పనిచేస్తున్న కె.నరేంద్రబాబు నెల్లూరు సుబ్బారెడ్డి స్టేడియంలో రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించారు. ఇంటర్ అథ్లెటిక్స్‌లో 5000 మీటర్లు రన్నింగ్ విభాగంలో తృతీయ స్థానాన్ని సాధించాడు. నరేంద్రకు గుంటూరులో ఏపీట్రాన్స్‌కో అధికారులు నగదు, ప్రశంసాపత్రాన్ని అందించారు. దుగ్గిరాలలో జరిగిన కార్యక్రమంలో జేఈ సత్యనారాయణ, ఇతర లైన్‌మెన్‌లు, సిబ్బంది నరేంద్రను సత్కరించారు.

బాబాయ్-అబ్బాయ్ యూత్ బైక్ ర్యాలీ

మంగళగిరి సిటీ, మే 9: మంగళగిరిలో నారా లోకేశ్ ఘనవిజయం సాధించాలని ఆకాంక్షిస్తూ బాబాయ్-అబ్బాయ్ యూత్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం పట్టణంలో బైకు ర్యాలీ నిర్వహించారు. అన్నపూర్ణ థియేటర్ సెంటరు నుంచి మెయిన్ బజారు మీదుగా భారీ ర్యాలీ సాగింది. అనంతరం లక్ష్మీ నృసింహస్వామి దేవస్థానంలో వెయ్యి టెంకాయలను కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాబాయ్-అబ్బాయ్ యూత్ అధ్యక్షు డు నక్కా రాజశేఖర్ మాట్లాడుతూ మంగళగిరిలో లోకేశ్ భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమన్నారు. మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ గెలుపునకు కృషి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో పండేటి తిరుపతయ్య, నక్కా బాల కోటేశ్వరరావు, కగ్గా కృష్ణ, మునగపాటి నాగేశ్వరరావు, పి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

తాడేపల్లిలో భారీ వర్షం.. విరిగిపడ్డ చెట్టుకొమ్మలు



ఓ ఇంటిపై విరిగిపడ్డ చెట్టు కొమ్మ

తాడేపల్లి టౌన్, మే 9: తాడేపల్లి పట్టణ పరిధిలో గురువారం మధ్యాహ్నం భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పట్టణపరిధిలోని నులకపేట నుంచి డోలాస్‌నగర్ వరకు పాత జాతీయ రహదారి మార్గంలో రోడ్డు పక్కన ఉన్న అనేక చెట్లు నేలకొరిగాయి. పలు చెట్లకొమ్మలు రహదారిపై చెల్లాచెదురుగా పడ్డాయి. నులకపేట దాటిన అనంతరం ఓ హోటల్, పక్కనే ఉన్న ఇంటిపై ఓ భారీ వృక్షం పడడంతో కొద్దిపాటి నష్టం వాటిల్లింది. అదృష్టవశాత్తూ ఎవరికి గాయాలు కాలేదు. పలుచోట్ల ప్రకటనల బోర్డులు, ఫ్లెక్సీలు నేలకొరిగాయి. అర్ధగంటకు పైగా ఈ ప్రాంతంలో భారీ వర్షం పడింది.

పెనుమాకలో సీపీఎం ఇంటింటి ప్రచారం

తాడేపల్లి, మే 9: అభివృద్ధికి మారుపేరుగా నిలిచే కమ్యూనిస్టులకు వేసే ఓటుకే విలువ ఉంటుందని, అవకాశవాద పార్టీలకు ఓట్లు వేస్తే ఉపయోగం ఉండదని సీపీఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం రవి అన్నారు. సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న జొన్నా శివశంకర్‌కు ఓటేయాలంటూ గురువారం పెనుమాకలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మతతత్వ, నిరంకుశత్వ పార్టీలతో పొత్తుపెట్టుకుని రాష్ట్ర ప్రజలకు కష్టాలను తీసుకురాబోతున్న వారికి గుణపాఠం చెప్పాలంటే జొన్నా శివశంకర్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎస్‌కే ఎర్రపీరు, జి.రవిబాబు, జొన్నా దినేష్, ఎస్‌కే మీరావలి తదితరులు పాల్గొన్నారు.

ఓటెయ్యండి .. ఉచిత కన్సల్టేషన్ పొందండి

తాడేపల్లి టౌన్, మే 9: ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాస్వామ్యానికి పునాదిగా నిలబడాలని రామ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ పలగాని శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. ఈ నెల 13న ఓటు వేసిన వారు తమ సిరా గుర్తును చూపించి ఉచిత కన్సల్టేషన్ పొందవచ్చని విజ్ఞప్తి చేశారు ముఖ్యంగా యువత, ఓటు ఆవశ్యకతను తెలుసుకుని వారు ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

967 బస్తాల పసుపు విక్రయం

దుగ్గిరాల, మే 9: స్థానిక పసుపు మార్కెట్ యార్డులో గురువారం జరిగిన వేలంలో 967 బస్తాల పసుపును రైతులు వ్యాపారులకు విక్రయించారు. కొమ్ములు క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.13,000, గరిష్ఠధర రూ.14,760, మోడల్‌ధర రూ.14,351 పలికాయి. కాయ క్వింటాల్‌కు కనిష్ఠ ధర రూ.12,800, గరిష్ఠధర రూ.14,590, మోడల్ ధర రూ.14,351 పలికాయి.

గెలిపించండి.. ఆశీర్వదించండి..

● కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేస్తా

● నిడమర్రు రచ్చబండలో నారాలోకేశ్



నిడమర్రులో నిర్వహించిన రచ్చబండలో ప్రసంగిస్తున్న నారా లోకేశ్

మంగళగిరి, మే 9: గెలిపించండి.. ఆశీర్వదించండి.. నియోజకవర్గంలో సమస్య అనేది కనిపించకుండా కుప్పంతో పోటీపడి మంగళగిరిని అభివృద్ధి చేసే బాధ్యత తనదని టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ అన్నారు. రాజధాని గ్రామమైన నిడమర్రు, మంగళగిరి పట్టణంలోని 8, 9 వార్డుల్లో గురువారం రాత్రి ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన రచ్చబండలో ఆయన పాల్గొని ప్రసంగించారు. గత ఎన్నికల్లో ఇదే గ్రామంలో తనకు చాల తక్కువ ఓట్లు వచ్చాయని ఆయన గుర్తుచేశారు. అప్పట్లో ఆళ్ల రామకృష్ణారెడ్డికి నిడమర్రు గ్రామస్తులు మంచి మెజారిటీని ఇచ్చి గెలిపిస్తే గ్రామాన్ని ఆయన చాల నిర్లక్ష్యం చేశాడన్నారు. నిడమర్రుకు వచ్చే దారులన్నీ గుంతలమయమై గుంతల్లో రోడ్డెక్కడో వెతుక్కోవాల్సిన దుస్థితి నెలకొందని ఎద్దేవా చేశారు. గ్రామంలో డ్రైనేజి సమస్య తీవ్రంగా ఉందన్నారు. ఆపదల్లో ఆదుకుంటాడని భావించి ఓట్లేసిన ప్రజలను ఆపదల పాల్జేసిన ఘనత కరకట్ట కమలహాసన్‌దేనన్నారు. నిడమర్రు చెరువు పోరంబోకు భూముల్లో నివాసం ఉంటున్న ప్రజల ఇళ్లను కూలదోయించేందుకు కమలహాసన్ బుల్డోజర్లను పంపిస్తే తాను బాధితుల పక్షాన హైకోర్టులో పోరాడి కూల్చివేతలను అడ్డుకున్నానని గుర్తుచేశారు. గత ఎన్నికల్లో తాను ఓటమి పాలైనా 29 రకాల సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను తన సొంత నిధులతో అమలు చేసి ప్రజలకు అండగా నిలిచానన్నారు. గత 25 ఏళ్లపాటు అధికారంలో కొనసాగిన మురుగుడు హనుమంతరావు కుటుంబం కానీ, కరకట్ట కమలహాసన్ కానీ తాను చేసిన ప్రజాసేవలో కనీసం పదోవంతు చేయలేకపోయారని విమర్శించారు. రాజధాని అమరావతిని సర్వనాశనం చేశారన్నారు. ఈ పాపంలో సీఎం జగన్‌కు, ఎమ్మెల్యే ఆళ్లకు భాగస్వామ్యం ఉందన్నారు. విశాఖలో తానొక్కడే బతికేందుకు రూ.500 కోట్ల ప్రజాధనాన్ని ఖర్చుచేసి ప్యాలెస్ కట్టుకున్నాడు. అవే నిధులను మన మంగళగిరిలో ఖర్చు చేసి ఉంటే మంగళగిరిలో ప్రతీ పేద కుటుంబానికి ఇల్లు, సురక్షితమైన తాగునీరు వచ్చి ఉండేదన్నారు. ఇక్కడ రోడ్లన్నీ అద్భుతంగా తయారైవుండేవి. కానీ ఇక్కడ ఖర్చు పెట్టలేదు. ఈ కరకట్ట కమల్‌హాసనే చెప్పాడు. మంగళగిరి అభివృద్ధికి సీఎం రూ.1200 కోట్లు ఇస్తానని చెప్పి కనీసం రూ.12 కోట్లు ఇవ్వలేదని చెప్పాడన్నారు. అందుకే రాజీనామా చేస్తున్నానని చెప్పి పారిపోయి మళ్లీ రెండు మాసాల తరువాత ప్యాకేజి కుదుర్చుకుని వచ్చాడని ధ్వజమెత్తారు. ప్రజలందరూ ఈ నాటకాలను గుర్తించాలన్నారు. జగన్ నేడు ఓట్ల కొనుగోలు కోసం ఒక్క మంగళగిరిలోనే రూ.300 కోట్లు ఖర్చు చేస్తున్నాడన్నారు. ఓటుకు నాలుగు వేల నుంచి పదివేల రూపాయల వరకు పంపిణీ చేస్తున్నట్టు సమాచారం వస్తుందన్నారు. ఆ డబ్బంతా మన ప్రజలదేనన్నారు. నిరభ్యంతరంగా ప్రజలు ఆడబ్బును తీసుకోవచ్చునన్నారు. అది ఇసుక, మద్యంలో దోచిన సొమ్ము అని అన్నారు. దోచిన సొమ్ములో పది శాతాన్నే ఓట్ల కొనుగోలు కోసం నేడు వెచ్చిస్తున్నారన్నారు. విద్యుత్ ఛార్జీలు, ఆర్టీసీ ఛార్జీలు, ఇసుక, మద్యం, పెట్రోలు, డీసెల్, ఇంటిపన్ను, చెత్తపన్ను వంటి రకరకాల పన్నుల పేరుతో జగన్ ఒక్కో కుటుంబం నుంచి రెండున్నర లక్షలను కొట్టేశాడన్నారు. అందులో పదిశాతం సొమ్ములను మాత్రమే ఎన్నికల్లో ఖర్చు చేస్తున్నాడని వివరించారు. రాబోయే రోజుల్లో జగన్ కొనసాగితే కుక్కను పెంచుకున్నా దానికి కూడ పన్ను విధిస్తాడన్నారు.

కుట్రదారులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నిజంగా సీఎం జగన్‌కు పెద్ద మనస్సు ఉంటే రాజధాని కోసం భూములిచ్చిన రైతులకు కౌలు డబ్బులు ఎందుకు చెల్లించడం లేదని ప్రశ్నించారు. ఎన్నికల్లో ఓట్లు కొనుగోలు చేసి ఆ తరువాత ప్రజల జీవితాలను అతలాకుతలం చేసే ఈ కుట్రదారులతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎన్నికలంటే ప్రజల భవిష్యత్తు అన్నారు. తమ భవిష్యత్తును ప్రజలు తమ ఓటు వినియోగం ద్వారా నిర్ణయించుకోవాలన్నారు. ఏదో ఒక్క రోజుకు డబ్బులు ఇస్తున్నారని ప్రజలు మోసపోవద్దన్నారు. ఇప్పటికే గత అయిదేళ్లు జగన్ చేతిలో మోసపోతూనే వచ్చామన్నారు. ఈ మోసాలకు ఓటు హక్కుతో చెక్ పెట్టాలన్నారు. ఇంకా ఎన్నాళ్లని జగన్ చేతిలో ఇబ్బందులు పడతాం. గత ఎన్నికలకు ముందు జనాలకు ముద్దులు పెట్టిన జగన్ అధికారం చేతికొచ్చాక గుద్దులు గుద్దుతున్నాడన్నారు. నిడమర్రులో ప్రభుత్వ పోరంబోకు భూముల్లో దశాబ్దాలుగా నివాసం ఉంటున్న పేదలకు అవే స్థలాలపై శాశ్వతహక్కును కల్పిస్తూ పట్టాలను ఇప్పిస్తామని హామీనిచ్చారు. అలాగే నిడమర్రులో పశువుల ఆసుపత్రి, ప్రభుత్వాసుపత్రి విస్తరణ వంటి అంశాలను పరిశీలిస్తామన్నారు. మంగళగిరి యువతకు స్థానికంగానే ఉద్యోగాలను కల్పిస్తామన్నారు. గతంలో తాను మంగళగిరికి పదికిపైగా సాఫ్ట్‌వేర్ కంపెనీలను తీసుకొస్తే వాటన్నింటిని తరిమివేశారన్నారు. ప్రస్తుతానికి పైకేర్ కంపెనీ ఒక్కటి మాత్రమే 580 మంది ఉద్యోగులతో పనిచేస్తుందన్నారు. మళ్లీ మంగళగిరిలో ఐటీ కంపెనీలను తీసుకువస్తామన్నారు. ప్రజలు మోసాలు, కుతంత్రాలకు లోనుకాకుండా సైకిల్ గుర్తుపై ఓటేసి భవిష్యత్తును కాపాడుకోవాలని లోకేశ్ పిలుపునిచ్చారు.

మంగళగిరిలో పసుపు జెండా ఎగిరితీరాలి : సుహాసిని

ఈ ఎన్నికల్లో మంగళగిరిలో పసుపు జెండా ఎగిరితీరాలని నందమూరి సుహాసిని అన్నారు. ల్యాండ్ టైటిలింగ్ యాక్టుతో ప్రజల భూములను కొట్టేయడానికి వైసీపీ పెద్దలు పావులు కదుపుతున్నారన్నారు. ఈసారి తేడా జరిగితే ఆంధ్రప్రదేశ్‌కు భవిష్యత్తే ఉండదన్నారు. చంద్రబాబు మాదిరి లోకేశ్ కూడా విజన్ ఉన్న నాయకుడన్నారు. ఆయన్ను గెలిపిస్తే మంగళగిరి వచ్చే అయిదేళ్లలోనే పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు.

ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తోట పార్థసారధి, మల్లవరపు వెంకట్, కుర్రా బ్రహ్మం, గాదె లక్ష్మారెడ్డి, ఉయ్యూరు సాంబిరెడ్డి, బత్తుల హరిప్రసాద్, కట్టెపోగు శ్రీనివాసరావు, కగ్గా శ్రీనివాసరావు, మర్రెడ్డి రామకృష్ణారెడ్డి, కగ్గా పిచ్చియ్య, విస్తళ్ల రమేష్, మండెపూడి వీరయ్య, జనసేన నాయకులు వాసా శ్రీనివాసరావు, మునగపాటి వెంకట మారుతీరావు, తిరుమలశెట్టి కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

మా కుటుంబంలోనూ ఓ యుద్ధం : కురగల్లులో లోకేశ్

ఈ ఎన్నికల సందర్భంగా మా కుటుంబంలోనూ ఓ యుద్ధం జరుగుతోంది. యుద్ధమంటే ఓ తరహా పోటీ! మామగారు, అత్తగారు హిందూపూర్‌లో ముమ్మరంగా ప్రచారం చేస్తున్నారు. అమ్మా, నాన్న కుప్పం ప్రచారంపై దృష్టి పెట్టారు. నా భార్య బ్రాహ్మణి మంగళగిరిలో ప్రచారం చేస్తున్నది. ఈ మూడు నియోజకవర్గాలలో ఎవరు ఎక్కువ మెజారిటీతో గెలుస్తారన్న చర్చ మా కుటుంబాల్లో నడుస్తోంది. అంటే మా ముగ్గురి మధ్య పోటీ జరుగుతుందన్న మాట! మీరు చెప్పండి ఎవరు ఎక్కువ మెజారిటీతో గెలుస్తారోనని మంగళగిరి టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ ప్రజలనుద్దేశించి ప్రశ్నించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా లోకేశ్ గురువారం రాత్రి తన తల్లి భువనేశ్వరి, నందమూరి సుహాసిని తదితరులతో కలిసి కురగల్లులో పర్యటించారు. ఈ సందర్భంగా అక్కడ జరిగిన రచ్చబండలో ప్రసంగించారు. లోకేశ్ ప్రశ్నపై గ్రామస్తులు వెంటనే స్పందిస్తూ మంగళగిరిలోనే అత్యధిక మెజారిటీ వస్తుందని కోరస్‌గా చెప్పారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డిపై తీవ్రస్థాయి విమర్శలతో లోకేశ్ విరుచుకుపడ్డారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ తల్లి నారా భువనేశ్వరి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కురగల్లు రచ్చబండకు హాజరైన గ్రామస్థులు

వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనం

● ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్



తాడికొండలో రోడ్ షో నిర్వహిస్తున్న తెనాలి శ్రావణ్‌కుమార్

తాడికొండ, మే 9: వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్రం సర్వనాశనమైందని ఎన్డీఏ కూటమి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ తెలిపారు. గురువారం రాత్రి బడేపురం శివారు నుంచి బూర్లకాలనీ, చింత చెట్టు సెంటర్, బస్టాండ్, పోలీస్‌స్టేషన్, రావిచెట్టు సెంటర్, ట్యూబ్‌లైట్ సెంటర్, జయభారత్ కాలనీ, చెంచుకాలనీ, కంతేరు రోడ్డు, పంచాయతీ కార్యాలయం వరకు భారీ ర్యాలీ చేపట్టి రోడ్ షోను టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతో కలిసి నిర్వహించారు. పోలీస్‌స్టేషన్ వద్ద నుంచి బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. వైసీపీ నుంచి మాజీ ఎంపీటీసీ నూతక్కి నరేంద్ర, దూళిపాళ్ల సుబ్రహ్మణ్యం, గండికోట నరసింహరావు, కందుల బాబులు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా శ్రావణ్‌కుమార్ మాట్లాడుతూ సీఎం జగన్మోహన్‌రెడ్డి మరోసారి ప్రజలను మభ్యపెట్టే విధంగా మోసపూరిత మాటలు చెప్తున్నారన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ వైసీపీ కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. 2014-19 సంవత్సరంలో టీడీపీ ప్రభుత్వంలో రోడ్లు వేయటమే తప్ప వైసీపీ ప్రభుత్వంలో రోడ్లు వేసిన పాపాన పోలేదన్నారు. మూడు రాజధానుల ప్రకటన చేసి రాజధానిని నిర్వీర్యం చేశాడన్నారు. టీడీపీ అధికారంలోకి రాగానే బీసీలకు 50 సంవత్సరాలకే పెన్షన్ అమలు, నెలకు రూ.4 వేలు పెన్షన్ పథకం అమలు చేస్తామన్నారు. బీసీ సబ్‌ప్లాన్ ద్వారా ఐదేళ్లలో రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేస్తామన్నారు. బీసీలపై దాడులు, దౌర్జన్యాల నుంచి రక్షణ కోసం ప్రత్యే రక్షణ చట్టాన్ని తీసుకొస్తామన్నారు. చట్టసభల్లో బీసీలకు 33 శాతం రిజర్వేషన్ కోసం తీర్మానం చేసి కేంద్రానికి పంపిస్తామని తెలిపారు. జనాభా ప్రాతిపదికన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి నిధుల కేటాయింపులు చేస్తామన్నారు. స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తామన్నారు. చట్టబద్ధంగా కులగణన నిర్వహిస్తామన్నారు. చంద్రన్న బీమా రూ.10 లక్షలతో పునరుద్ధరించి పెళ్లి కానుకలు రూ.లక్షకు పెంపుదల చేస్తామన్నారు. శాశ్వత కుల ధ్రువీకరణ పత్రాలు, విద్యాపథకాలు తిరిగి తెస్తామన్నారు. బీసీ భవనాలు, కమ్యూనిటీహాళ్ల నిర్మాణాలను ఏడాదిలో పూర్తి చేసి అందజేస్తామన్నారు. కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఎడ్డూరి హనుమంతరావు, మాజీ సర్పంచ్ నూతక్కి నవీన్‌కుమార్, మాజీ ఎంపీపీ షేక్ రిజ్వాన, మేదర బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ దూళిపాళ్ల ఏసుబాబు, జనసేన పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ బేతపూడి విజయ్‌శేఖర్, బీజేపీ నాయకులు షేక్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

అమరావతిని శ్మశానంగా మార్చిన ఘనుడు సీఎం జగన్

● రాజధాని అభివృద్ధి కావాలంటే చంద్రబాబు రావాలి

● బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు



ఎన్‌డీఏ కూటమికి సంఘీభావం తెలుపుతున్న కేసన శంకరరావు, బీసీ నాయకులు

ప్రత్తిపాడు, మే 9: మన రాజధాని అమరావతిని శ్మశానంగా మార్చిన ఘనత జగన్‌రెడ్డికి దక్కుతుందని, ఇసుక, లిక్కర్, గంజాయి వంటి మాఫియాలను పోషిస్తున్న జగన్‌ను తరిమికొట్టాలని ఏపీ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు అన్నారు. ప్రత్తిపాడు టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్‌డీఏ కూటమికి అనుకూలంగా బీసీ సంక్షేమ సంఘం పనిచేయడానికి తీర్మానించామన్నారు. రాష్ట్రం మొత్తం తాము పర్యటించి కూటమికి మద్దతుగా ప్రచారం చేస్తున్నామన్నారు. ఈ రాష్ట్రానికి అభివృద్ధికరమైన రాజధాని రావాలంటే చంద్రబాబు అధికారంలోకి రావాలన్నారు. ఈ ఐదేళ్ల కాలంలో రాష్ట్రం అధోగతి పాలయిందన్నారు. బలహీన వర్గాలపై దాడులు పెరిగి పోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్యులకు రక్షణ లేని పరిస్థితి ఈ రాష్ట్రంలో ఏర్పడిందన్నారు. అందరం సుఖ శాంతులతో ఉండాలంటే మనకు రక్షణ కవచంగా ఉండే చంద్రబాబు అధికారంలోకి రావాలని ఆయన కోరారు. కేంద్రం నుంచి కూడా చంద్రబాబుకు పూర్తి మద్దతు ఉందని, మన భవిష్యత్తుకు ఆయన గ్యారంటీగా ఉంటాడన్నారు. జగన్‌ను తరిమికొట్టడానికి 13 తేదీ ఎప్పుడు వస్తుందా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు అన్నవరపు నాగమల్లేశ్వరరావు, కొల్లూరి హనుమంతురావు, చెన్నుబోయిన శ్రీనివాసరావు, తాటి వీరయ్య, గవళ్లపల్లి విజయ్, బోలే శ్రీనివాసరావు, శేఖర్, పాశం శ్రీను, కన్నయ్య, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లోకేశ్ గెలుపు నియోజకవర్గ అభివృద్ధికి మలుపు



మంగళగిరి ఆంజనేయ కాలనీలో ప్రచారం చేస్తున్న టీడీపీ శ్రేణులు

మంగళగిరి సిటీ, మే 9: మంగళగిరిలో నారా లోకేశ్ గెలిస్తే నియోజకవర్గ అభివృద్ధి కొత్త పుంతలు తొక్కుతుందని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తికొండ ధనుంజయరావు అన్నారు. టీడీపీ, జనసేన బీజేపీ కూటమి తరఫున పోటీ చేస్తున్న మంగళగిరి అసెంబ్లీ అభ్యర్థి నారా లోకేశ్, గుంటూరు పార్లమెంటు అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ విజయాన్ని కాంక్షిస్తూ గురువారం పట్ట ణంలోని డాక్టర్ ఆంజనేయ కాలనీలో విస్తృత ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ మేనిఫెస్టో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు అలుగూరి రాజశేఖర్, జొన్నాదుల నాగమల్లేశ్వరరావు, అలుగూరి వీరాంజనేయులు, తిరు మలశెట్టి హనుమంతరావు, గోలి మోహనరావు, జీ వెంకటయ్య, కేశనం అరుణ, వంగర సత్యనారాయణ, తుమ్మా సర్వేశ్వరరావు, బండారు సీతారామయ్య వంగర లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

నేడు లోకేశ్ పర్యటన వివరాలు

మంగళగిరి, మే 9: మంగళగిరి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి నారా లోకేశ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం తాడేపల్లిలో పర్యటించనున్నారు. సాయంత్రం 5 గంటలకు తాడేపల్లి పట్టణంలోని నులకపేట, 6:30 గంటలకు తాడేపల్లి మండలం ఇప్పటంలోను, రాత్రి 8 గంటలకు వడ్డేశ్వరంలో జరిగే రచ్చబండ కార్యక్రమాల్లో లోకేశ్ పాల్గొంటారని పార్టీ వర్గాలు తెలిపాయి.

దళితులపై ఐదేళ్ల కాలంలో 12వేల దాడులు

● మాలమహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు రామారావు

దుగ్గిరాల, మే 9: ఐదేళ్ల వైసీపీ పాలనలో దళితులపై రాష్ట్రవ్యా ప్తంగా 12వేల దాడులు జరిగాయని మాలమహానాడు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు గుర్రం రామారావు అన్నారు. దుగ్గిరాలలో గురువారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో రామారావు మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చాక దళితులపై 12 వేల దాడులు జరిగాయని, 22 మందిని పొట్టబెట్టుకున్నారని అన్నారు. అంబేద్కర్ విదేశీవిద్యను రద్దుచేశారని, ఎయిడెడ్ పాఠశాలల రద్దు, మధ్యాహ్న భోజన పథకం రద్దు, ఇంటర్ కళాశాలల్లో నాలుగువేల పోస్టులు భర్తీ చేయకపోవడం, పీజీ విద్యార్థులకు ఉపకార వేతనం లేకుండా చేయడం ద్వారా విద్యార్థులను అనేక ఇబ్బందులకు గురి చేశారన్నారు. కేంద్రం నుంచి వచ్చే అనేక పథకాలకు సంబంధించి, నిధులను పక్కదోవ పట్టించారన్నారు. ఎస్సీ సబ్‌ప్లాన్ నిధులు 72 వేల కోట్లు స్వాహా చేశారన్నారు. 10వతేదీ శుక్రవారం మంగళగిరిలోని భోగి వినోద్‌గ్రౌండ్స్‌లో జరగనున్న మాలల సింహగర్జన సభను విజయవంతం చేయాలని కోరారు. నల్లపు జ్వాలారావు, ఎల్ శంకర్, కె.గోపాల్, పి.నాగరాజు, ఎన్ రవి, రాజారామ్, బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గొట్టిపాడులో రామాంజనేయులుకు ఘన స్వాగతం

● హారతులు ఇచ్చి తిలకం దిద్దిన మహిళలు



రామాంజనేయులుకు హారతిచ్చి తిలకం దిద్దుతున్న మహిళ

ప్రత్తిపాడు, మే 9: మండలపరిధిలోని గొట్టిపాడు, గనికపూడి గ్రామాల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బూర్ల రామాంజనేయులుకు స్థానికులు ఘన స్వాగతం పలికారు. ఈ రెండు గ్రామాల్లో ఆయనకు అపూర్వ ఆదరణ లభించింది. రామాంజనేయులుకు మహిళలు ఎదురెళ్లి హారతులు ఇచ్చి, తిలకం దిద్దారు. దేవాలయాలలో ప్రత్యేక పూజలు చేశారు. అందరినీ ఆప్యాయంగా పలకరిస్తూ గ్రామంలో ఆయన ప్రచారం నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ప్రవేశ పెట్టే పథకాలను వారికి తెలియజేస్తూ ఓట్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలనకు చరమగీతం పాడాలని పిలుపునిచ్చారు. బాబు వస్తేనే మన కుటుంబంలో వెలుగులు నిండుతాయని, యువతకు ఉద్యోగావకాశాలు లభిస్తాయని ఆయన తెలిపారు. చంద్రబాబు మహిళల పక్షపాతి అని, వారి కోసం ప్రత్యేక పథకాలను రూపొందించారన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.1500లతో పాటు సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇస్తామన్నారు. అభివృద్ధిని కాంక్షించే ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ సమన్వయకర్త కొర్రపాటి నాగేశ్వరరావు, బీజేపీ సమన్వయకర్త దేవరాజు, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

లేమల్లెపాడులో సూపర్‌సిక్స్‌తో ఇంటింటా ప్రచారం

వట్టిచెరుకూరు, మే 9: మండలపరిధి లేమల్లెపాడు గ్రామంలో సర్పంచ్ పాతూరి శివపార్వతి స్థానిక మహిళలు, నాయకులు, కార్యకర్తలతో కలిసి గురువారం సాయంత్రం ప్రచారం నిర్వహించారు. కూటమి అభ్యర్థులైన డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, బూర్ల రామాంజనేయులు గెలుపును కాంక్షిస్తూ ఇంటింటా ప్రచారంతో సూపర్‌సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు ఒంగోలు కృష్ణారావు, పాతూరి కృష్ణారావు, వెంపరాల సింగారావు, భీమినేని పాపారావు, బొమ్మినేని భాస్కరరావులతో పాటు అధిక సంఖ్యలో మహిళలు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వీవీ ప్యాడ్‌లపై డెమో ప్రచారం



జై అమరావతి అంటూ ప్రచారానికి బయలు దేరిన రాజధాని మహిళలు, టీడీపీ నాయకులు, రైతు జేఏసీ నేతలు

తుళ్లూరు, మే 9: తుళ్లూరులో టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సైకిల్ గుర్తుపై రెండు ఓట్లు వేయాలని వీవీ ప్యాడ్‌ల డెమో ప్రచారం నిర్వహించారు. ఐనచెరువు టిడ్కో గృహాల్లో ఈ డెమో కార్యక్రమం నిర్వహించారు. టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో పేదల జీవితాల్లో వెలుగు వస్తుందని వివరించారు. అమరావతిని అభివృద్ధి చేసుకోవాలంటే కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి దామినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రశాంతంగా ఎన్నికల జరగాలని ఎలక్షన్ కమిషన్ ఏర్పాట్లు చేసిందన్నారు. కాని రాజధానిలో కొన్ని అసాంఘిక శక్తులు ప్రవేశించి అలజడి సృష్టించాలని చూస్తున్నాయన్నారు. పోలీసులు సమర్థంగా ఎదుర్కొని అరికట్టాలని విజ్ఞప్తి చేశారు. అధికార వైసీపీకి చెందిన వ్యక్తులు ఎలక్షన్ అధికారులనే బెదిరిస్తున్నారంటే ఓటర్లను బెదిరించటం వారికొక లెక్క కాదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్‌కుమార్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. కార్యక్రమంలో రైతు జేఏసీ నేతలు పువ్వాడ సుధాకరరావు, గొర్నేని స్వరాజ్యరావు, గ్రామ టీడీపీ అధ్యక్షుడు కాటా అప్పారావు, మాజీ ఎంపీటీసీ జొన్నలగడ్డ కిరణ్ కుమార్ నాయకులు బండ్ల పట్టయ్య, జమ్ముల అనిల్, బెంగుళూరు సాంబశివరావు, పువ్వాడ గణేష్, బండ్ల శ్రీనివాసరావు, కంతేటి బాబు, రూపవత్ విజయ్, అల్లాభక్షు, గోపాత్రావు, భుక్యా గోపి, జనసేన నాయకులు బేతు సురేంద్ర, చిక్కాల నరసింహారావు, అధిక సంఖ్యలో రాజధాని మహిళలు పాల్గొన్నారు.

గ్రామాల్లో జోరుగా ఎన్నికల ప్రచారం

కాకుమాను, మే 9: మండలంలోని పలు గ్రామాల్లో టీడీపీ నాయకులు గురువారం రాత్రి ఇంటింటికి వెళ్లి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మండలపరిధిలోని అప్పాపురంలో సంగం డెయిరీ మాజీ చైర్మన్ కొల్లా వీరయ్య చౌదరి గ్రామంలోని బీసీ కాలనీల్లో సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి రాష్ట్రం పురోగతి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎన్నికల్లో ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు నూతి శ్రీనివాసరావు, మాజీ ఉప సర్పంచ్ కొల్లా కోటేశ్వరరావు, పావులూరి శ్రీనివాసరావు, యువత పాల్గొన్నారు.

● మండలపరిధిలోని కొండబాలవారిపాలెంలో గ్రామ సర్పంచ్ పెద్ది లక్ష్మీ టీడీపీ మెనిఫెస్టో పత్రాలను పంపిణీ చేస్తూ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీని గెలిపించుకోవాలని సూచించారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడే కొల్లిమర్ల కొండబాలవారిపాలెం గ్రామాలకు తారు రోడ్డు ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు పెద్ది రవీంద్రబాబు, హరిబాబు, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

● బోడిపాలెంలో గురువారం రాత్రి టీడీపీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. టీడీపీ అధికారంలోకి వస్తే నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు, పేదలకు ఇళ్లు, వంటి ఎన్నో విప్లవాత్మక మార్పులు వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు బత్తినేని వేణుగోపాలరావు, చంద్రయ్య, రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

● చిన్నలింగాయపాలెంలో గ్రామ అధ్యక్షుడు కాకుమాను నరేష్, హరీష్‌లు సర్పంచ్ యోహానుతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతిఒక్కరూ టీడీపీని ఆదరించి కూటమి అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

● కూటమి అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని టీడీపీ మండల అధ్యక్షుడు నువ్వుల సునీల్ చౌదరి అన్నారు. గరికపాడులో గురువారం టీడీపీ నాయకులతో కలసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రతి ఓటు ఎంతో కీలకమని తెలిపారు. గ్రామాల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు రావి హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



రోడ్డుషోలో ప్రసంగిస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్, పక్కన మనోహర్, ఉండవల్లి శ్రీదేవి, నన్నపనేని రాజకుమారి, పాటిబండ్ల రామకృష్ణ

రౌడీయిజాన్ని తరిమికొడదాం

కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్

తెనాలి రూరల్, మే 9: ప్రశాంతతకు నిలయంగా ఉన్న తెనాలి ప్రాంతంలో వైసీపీ ఐదేళ్ల పాలనలో పెట్రేగిపోతున్న రౌడీయిజాన్ని, గూండాయిజాన్ని తరమికొడదామని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ అన్నారు. తెనాలి నియోజవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం కూటమి అభ్యర్థి నాదెండ్ల మనోహర్, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, టీడీపీ నాయకురాలు మాజీ ఎమ్మెల్యే ఉండవల్లి శ్రీదేవి, మాజీ మహిళాకమిషన్ చైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి, తెలంగాణ నాయకులు నర్సిరెడ్డిలు కలిసి తెనాలి ఐతానగర్ నుంచి రోడ్‌షోగా పర్యటించారు. ఈ సందర్భంగా పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేనివిధంగా తెనాలిలో గంజాయి, రౌడీయిజం పెరిగిపోయాయని ఆరోపించారు. తాము అధికారం చేపట్టిన వెంటనే వీటన్నింటిపై ఉక్కుపాదం మోపి ఆంధ్రా ప్యారిస్ ఖ్యాతిని తిరిగి నిలబెడతానన్నారు. జగన్ ఎన్నికలకు ముందు అనేక హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని నెరవేర్చకుండా రాష్ట్ర ప్రజలందరినీ మోసం చేశారని విమర్శించారు. జాబ్ క్యాలెండర్ ఇస్తానని చెప్పి జాబ్‌క్యాలెండర్ మరిచి ప్రతిఏటా సాక్షి క్యాలెండర్ విడుదల చేస్తున్నారని ఎద్దేవా చేశారు. ఆంధ్రుల రాజధాని అమరావతిని అభివృద్ధి చేయకుండా శ్మశానంతో పోల్చి అదే ప్రాంతంలో జగన్ ఆ పార్టీ నాయకులు పేదలకు ఇళ్ల పట్టాలు ఎందుకు ఇచ్చారని వ్యాఖ్యానించారు. వారి దృష్టిలో పేదలను కాటికాపరులుగా భావించడం ఆ ప్రభుత్వ ఉద్దేశమా అని ప్రశ్నించారు. జగన్ ప్రజలకు మోసపూరిత మాటలు చెప్పి చెప్పి నిజం అంటే ఏంటో కూడా ఆయన మరిచిపోయారని ఎద్దేవా చేశారు. నా ఎస్సీలు, నాబీసీలు, నా మైనార్టీలు అంటూ చెప్పుకునే జగన్ దళిత డ్రైవర్‌ను వైసీపీ నాయకులు చంపితే ఎందుకు ఊరుకున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా కరోనా సమయంలో మాస్క్ అడిగిన దళిత డాక్టర్‌ను ప్రాణాలు విడిచేంత వరకూ మానసికంగా హింసించింది మీ ప్రభుత్వం కాదా అని ఘాటుగా ప్రశ్నించారు. బీసీల అభ్యున్నతికి కార్పొరేషన్ ఏర్పాటు చేశామని చెప్పి అందులో కనీసం కుర్చీకూడా ఇవ్వలేకపోయారని విమర్శించారు. జగన్ ప్రభుత్వంలో మంచి నీరు దొరుకుతున్నాయో లేదో గాని ప్రతి గల్లీలో గంజాయి మాత్రం దొరుకుతుందని ఆరోపించారు. ప్రభుత్వ శాఖలో పలువురు అధికారులు ఈ ప్రభుత్వానికి వంతపాడుతున్నారని ఇది మంచి పద్ధతి కాదన్నారు. ప్రజల ఆస్తులపై జగన్ బొమ్మవేసుకోవడంపై ఆ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయం వెనుక ఎటువంటి కుట్రలు దాగిఉన్నాయోనని ప్రజలు భయపడుతున్నారని చెప్పారు. నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వారం రోజుల్లో గంజాయి విక్రయాలను అరికడతామన్నారు. తెనాలిలో ఇది వరకూ ఎప్పుడూ లేనివిధంగా రౌడీయిజం, గంజాయి విక్రయాలు మితిమీరిపోతున్నాయని వాటన్నింటికి అడ్డుకట్టవేసి ప్రజలకు ప్రశాంత వాతావరణాన్నినెలకొల్పుతామని మాట ఇచ్చారు. పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్లమనోహర్‌ను కూటమి నాయకులు గజమాలలతో ఘన స్వాగతం పలికారు.

నేతన్నలకు అండగా నిలబడతాం..

తెనాలి రూరల్, మే 9: చేనేత కార్మికుల అభ్యున్నతి కోసం, వారి కుటుంబాల శ్రేయస్సు కోసం కూటమి ప్రభుత్వం నిష్పక్షపాతంగా పనిచేసి వారికి అండగా నిలబడతామని ఆ పార్టీల ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ చెప్పారు. గురువారం పట్టణంలోని ఎన్వీఆర్ కన్వెన్షన్ హాల్లో, పద్మశాలీల సంఘీయులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి కూటమి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, తెనాలి నియోజవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్, పద్మశాలీయ సంఘ పెద్దలు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్ మాట్లాడుతూ ఐదేళ్ల వైసీపీ పాలనలో పద్మశాలీయుల అభ్యున్నతికి జగన్‌మోహన్ రెడ్డి చేసిందేమి లేదన్నారు. గత ప్రభుత్వంలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా నేతన్నలకు అండగా నిలుస్తూ వారి కుటుంబాల్లో ఆర్థిక, సామాజిక అభివృద్ధి సాధించేలా బాధ్యతగా పాలన చేశారని చెప్పారు. వైసీపీ మాయమాటలు నమ్మి రానున్న ఎన్నికల్లో తిరిగి ఓటువేస్తే నేతన్నలను మ్యూజియంలలో చూడాల్సి వస్తుందన్నారు. పద్మశాలీయులకు సమాజంలో గౌరవం, వారి కుటుంబాల్లో అభివృద్ధిని కాంక్షిస్తూ పాలన చేసేది ఒక్క కూటమి ప్రభుత్వమేనని పద్మశాలీయ సోదరులు గుర్తుంచుకోవాలన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ తెనాలి ప్రాంతానికి చేనేత కార్మికులు నేచే వస్త్రాలు దేశంలోనే పేరు గాంచాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే నేతన్నల కోసం ప్రణాళికతో ముందుకు సాగుతామన్నారు. కూటమి ప్రభుత్వం చేనేత పరిశ్రమలను అభివృద్ధి చేయడంతో పాటు వారికి ప్రత్యేక గుర్తింపు తెచ్చేలా పాటుబడనుందన్నారు. మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పద్మశాలీయుల ఆర్థిక ప్రగతికి గత ప్రభుత్వంలో చంద్రబాబు అనేక విధాలుగా కృషి చేశారన్నారు. ఈ ప్రభుత్వం చేనేత కార్మికులకు నూలు దారం కూడా ఇచ్చిందిలేదన్నారు. చేనేత కార్మికులు నేచేందుకు వాడే ప్రతి మెటీరియల్ ధరలను అమాంతం పెంచి వారి జీవనోపాధిని దెబ్బకొట్టేలా వైసీపీ ఐదేళ్ల పాలన సాగిందని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో పద్మశాలీయ సంఘీయులందరూ మద్దతు తెలిపి ఓట్లు వేసి ఆశీర్వదించాలన్నారు.కూటమి ఎంపీ అభ్యర్థిగా పోటచేస్తున్న పెమ్మసాని చంద్రశేఖర్‌ను సైకిల్ గుర్తుపై, ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌ను గాజుగ్లాసు గుర్తుపై ఓటు వేసి గెలింపించాలని ఆలపాటి విజ్ఞప్తి చేశారు. పెద్దసంఖ్యలో పద్మశాలీయ సంఘ పెద్దలు, కుటుంబసభ్యులు, ఉమ్మడి పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



పద్మశాలీయ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న పెమ్మసాని చంద్రశేఖర్, నాదెండ్ల మనోహర్, మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

చక్రాయపాలెం సర్పంచ్, ఉపసర్పంచ్ టీడీపీలో చేరిక

కొల్లిపర మండలం చక్రాయపాలెంకు చెందిన గ్రామ సర్పంచ్, వైస్ సర్పంచ్‌లు వైసీపీని వీడి టీడీపీలో చేరారు. గురువారం పట్టణంలోని నూకల రామకోటేశ్వరరావు కల్యాణ మండపంలో నిర్వహించిన బీసీల ఆత్మీయ సమావేశంలో చక్రాయపాలెంకు చెందిన సర్పంచ్ చందుబాబు రావు, వైస్ సర్పంచ్ పసుపులేటి శివనారాయణ వారి కుటుంబసభ్యులు, మిత్రబృందం వైసీపీని వీడి టీడీపీలో చేరారు. వారిని ఆలపాటి రాజేంద్రప్రసాద్, పెమ్మసాని చంద్రశేఖర్‌లు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. పెద్దసంఖ్యలో ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థుల గెలుపుతోనే అభివృద్ధి, సంక్షేమం

తెనాలి రూరల్, మే 9: రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట్రంలలో అభివృద్ధి, పేదలకు సంక్షేమం సాధ్యమని కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ సతీమణి మనోహరం, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌సోదరి రాజ్యలక్ష్మిలు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఉమ్మడి పార్టీ శ్రేణులతో కలసి మనోహరం, రాజ్యలక్ష్మిలు పట్టణంలోని 5వ వార్డులో పర్యటించారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాతో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అడుసుమల్లి వెంకటేశ్వరరావు, పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తెనాలిని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించుకుందాం

తెనాలి రూరల్, మే 9: ఐదేళ్ల వైసీపీ పాలనలో వెనకబడ్డ తెనాలిని తిరిగి అభివృద్ధి పథంలో నడిపించుకుందామని అందుకు ప్రజలందరూ కూటమి అభ్యర్థులకు రానున్న ఎన్నికల్లో ఓటువేసి ఆశీర్వదించాలని జనసేన పీఏసీ చైర్మన్, కూటమి తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. తెలుగుజనచైతన్య పాదయాత్రలో భాగంగా మనోహర్ బుధవారం పట్టణంలోని 35, 36వ వార్డులలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. వ్యాపారులతో, పట్టణ వాసులను ఆప్యాయంగా పలకరిస్తూ , ఓట్లు అభ్యర్థిస్తూ, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మనోహర్ మాట్లాడుతూ గతంలో తెనాలి ప్రాంతంలో జరిగిన అభివృద్ధి ఐదేళ్ల వైసీపీ పాలనలో తుడుచుకొట్టుకుపోయిందని విమర్శించారు. ఐదేళ్లు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి ప్రజలకు మంచి చేస్తారని ఇక్కడ ఎమ్మెల్యేగా శివకుమార్‌ను గెలిపిస్తే ఆయన గత ప్రభుత్వంలో పెండింగ్‌లో ఉన్న నాలుగు వరుసల రోడ్డును కూడా పూర్తి చేయించలేకపోయారని ఆరోపించారు. శివకుమార్ లోకల్ అని చెప్పుకోవడం తప్ప 40వార్డులో నెలకొని ఉన్న సమస్యలపై దృష్టిపెట్టి పూర్తిస్థాయిలో మౌలిక వసతులు కల్పించి ప్రజలకు ప్రశాంత వాతావరణం నెలకొల్పిందిలేదన్నారు. తెనాలిని తిరిగి తీర్చిదిద్దుకునేందుకు ప్రజలందరూ కూటమి ప్రభుత్వాన్ని గెలిపించుకునేందుకు సిద్ధంగా ఉన్నారని మనోహర్ స్పష్టం చేశారు.



ప్రజలకు కూటమి అభ్యర్థుల గుర్తులపై అవగాహన కల్పిస్తున్న మనోహరం, రాజ్యలక్ష్మి కూటమి శ్రేణులు

దళిత యువతిపై అత్యాచారయత్నం

పెదకాకాని, మే 9: దళిత యువతిపై అత్యాచారయత్నం జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసినట్లు గురువారం పెదకాకాని పోలీసులు తెలిపారు. పోలీసుల కథనం ప్రకారం పెదకాకానికి చెందిన ఆటో డ్రైవర్ దానబోయిన సాంబ అలియాస్ సాంబయ్య అనే యువకుడు ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈ నెల 6న గుంటూరు వెళ్లేందుకు ఓ దళిత యువతి పెదకాకాని సెంటర్‌లో సాంబ ఆటో ఎక్కింది. పెదకాకాని పరిధిలోని నిర్మానుష్య ప్రదేశానికి ఆటోను తీసుకువెళ్లి ఆ యువతిపై సాంబ అత్యాచారానికి యత్నించాడు. ఆ యువతి అక్కడ నుంచి తప్పించుకుని పెదకాకాని పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



కొల్లిపరలో పోలింగ్ స్టేషన్‌లను పరిశీలిస్తున్న అధికారులు

పోలింగ్ కేంద్రాల్లో తగిన సౌకర్యాల ఏర్పాటు

● సెక్టార్ అధికారి చంద్రమోహన్

కొల్లిపర, మే 9: పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు ఇబ్బందులు పడకుండా తగిన సౌకర్యాలు కల్పించినట్లు సెక్టార్ అధికారి చంద్రమోహన్ అన్నారు. గురువారం మండల పరిధిలోని బొమ్మువానిపాలెం, హనుమాన్‌పాలెం, దావులూరిపాలెం, అన్నవరం, అన్నవరంలంక, కొల్లిపర గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాల్లో ఆయన తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమోహన్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళిని తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్నికల సందర్భంగా రాబోయే సిబ్బందికి కూడా తగిన సౌకర్యాలు కల్పించడం జరిగిందన్నారు. అదేవిధంగా మండల పరిధిలోని మున్నంగి, వల్లభాపురం గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సెక్టార్ అధికారి పూర్ణశంకర్‌రావు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన వారిలో ఎన్నికల అధికారులు సుధీర్, భరత్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భయబ్రాంతులకు గురిచేస్తున్నవైసీపీ నాయకులు

● చర్యలు తీసుకోవాలని టీడీపీ నాయకుల వినతి

పొన్నూరు టౌన్, మే 9: గ్రామాల్లో ప్రజలను వైసీపీ నాయకులు భయభ్రాంతులకు గురిచేస్తున్నారని గురువారం టీడీపీ నాయకులు రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మండల పరిధిలోని మాచవరంలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం చేయటానికి వైసీపీ నాయకులు రాగా మాచవరం గ్రామస్థులు మీకు ఎందుకు ఓటు వేయాలి అని ప్రశ్నించినందుకు గ్రామస్థులపై దుర్భాషలాడటమే కాకుండా దాడి చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అర్ధరాత్రి వేళ గ్రామంలో సంచరిస్తూ అలజడి సృష్టిస్తున్నారని ఆరోపించారు. వైసీపీ నాయకులు షేక్ నాజర్, వడ్డిముక్కల గ్రామానికి చెందిన వజ్రాణం ప్రసాదరావు మరో 20మంది గ్రామంలో ప్రశాంతత చెడగొట్టేలా ఓటర్లను బెదిరిస్తున్నారని వారిపై తగుచర్యలు తీసుకోవాలని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. గ్రామ టీడీపీ అధ్యక్షుడు బి.బ్రహ్మయ్య, టీడీపీ నాయకులు బండ్లమూడి బాబురావు, డానియేల్, మున్నంగి సుబ్బారెడ్డి, ప్రసాద్, మధు తదితరులు ఫిర్యాదు చేసిన వారిలో ఉన్నారు.

ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్, ఎస్పీ



ఏఎన్‌యూలో ఓట్ల లెక్కింపు ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ

గుంటూరు, మే 9 (ఆంధ్రజ్యోతి): ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఏర్పాటు చేసిన సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు కేంద్రాలను కలెక్టర్ ఎం వేణుగోపాల్‌రెడ్డి పరిశీలించారు. గురువారం ఆయన ఎస్పీ తుషార్ డూడీ, జాయింట్ కలెక్టర్ రాజకుమారితో కలిసి ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, ఒక పార్లమెంట్ నియోజకవర్గం కౌంటింగ్ సెంటర్లను పరిశీలించారు. ఎన్నికల సం ఘం నిబంధనల మేరకు భద్రత చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం ఈవీయంలు భద్రపరచే స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ సెంటర్లకు సంబంధించి ఏర్పాట్లను పరిశీలించారు. బందోబస్తు, బ్యారికేడింగ్, ఇతర ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులతో చర్చించి పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గుంటూరు మీదగా ప్రత్యేక రైళ్లు

గుంటూరు, మే 9 (ఆంధ్రజ్యోతి): ప్రయాణీకుల రద్దీ దృష్ట్యా గుంటూరు మీదగా పలు ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు గుంటూరు డీఆర్‌ఎం ఎం రామ కృష్ణ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. నెంబరు. 07387 హుబ్లీ - నహర్ల గన్ (అరుణాచల్‌ప్రదేశ్) ప్రత్యేక రైలు జూన్ 5 వరకు ప్రతీ బుధవారం మధ్యా హ్నాం 12.05కి బయలుదేరి వినుకొండ, నరసరావుపేట మీదగా అర్ధరాత్రి దాటా క 1.40కి గుంటూరు, శుక్రవారం రాత్రి 11 గంటలకు నహర్లగన్‌కు చేరుకొంటుం ది. నెంబరు. 07388 నహర్లగన్ - హుబ్లీ ప్రత్యేక రైలు ఈ నెల 11వ తేదీ నుంచి జూన్ 8వ తేదీ వరకు ప్రతీ శనివారం రాత్రి 11 గంటలకు బయలుదేరి సోమ వారం రాత్రి 8.50కి గుంటూరు, మంగళవారం ఉదయం 9 గంటలకు హుబ్లీ చేరుకొంటుంది. నెంబరు. 01049 సీఎస్‌ఎంటీ(ముంబై) - భువనేశ్వర్ ప్రత్యేక రైలు ఈ నెల 11న ఉదయం 11.05కి బయలుదేరి 12వ తేదీ ఉదయం 9.43కి గుంటూరు, 13వ తేదీ వేకువజామున 1.45కి భువనేశ్వర్ చేరుకొంటుంది. నెంబరు 01050 భువనేశ్వర్ - సీఎస్‌ఎంటీ(ముంబై) రైలు ఈ నెల 13న రాత్రి 11 గంటలకు బయలుదేరి 14వతేదీ మధ్యాహ్నాం 1.55కి గుంటూరు, 15వ తేదీ మధ్యాహ్నాం 12.15కి సీఎస్ఎంటీ చేరుకొంటుంది. అలానే ఈ నెల 11వ తేదీన నెంబరు. 01047 పూణే -భువనేశ్వర్ రైలు ఉదయం 11.30కి బయలుదేరి అర్ధరాత్రి దాటాక 1.50కి గుంటూరు, మరుసటి రోజు సాయంత్రం 4.45కి భువ నేశ్వర్ చేరుకొంటుంది. నెంబరు. 01048 భువనేశ్వర్- పూణే రైలు ఈనెల 12వ తేదీన రాత్రి 9.25కి బయలుదేరి మరుసటి రోజు ఉదయం 10.30కి గుంటూరు, 14వ తేదీ వేకువజామున 5.30కి పూణే చేరుకొంటుంది. నెంబరు. 07135 కాచీగూడ-బరంపురం రైలు ఈనెల 11న శనివారం రాత్రి 10.55కి బయలుదేరి గుంటూరు మీదగా ఆదివారం సాయంత్రం 5 గంటలకు బరంపురం చేరుకొం టుంది. నెంబరు. 07136 బరంపురం-కాచీగూడ రైలు ఈ నెల 12న ఆదివారం రాత్రి 10.35కి బయలుదేరి గుంటూరు మీదగా సోమవారం సాయంత్రం 4 గంటలకు కాచీగూడ చేరుకొంటుంది.

ఇక 24 గంటలూ కుక్కకాటుకు వైద్యసేవలు

గుంటూరు (మెడికల్) మే 9 : గుంటూరు జీజీహెచ్‌లో కుక్కకాటు బాధితులకు ఇకపై యాంటీ రేబీస్ ఇంజెక్షన్లు చేసే వైద్యసేవలు 24 గంటలూ అందుబాటో ఉంటాయని సూపరింటెండెంట్ డాక్టర్ వై.కిరణ్‌కుమార్ తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం నాలుగు వరకు ఓపీ విభాగంలోని 14 బీ వార్డులో యాంటీ రేబీస్ ఇంజెక్షన్లు చేస్తారని ఆయన వివరించారు. సాయంత్రం నాలుగు గంటల తర్వాత నుంచి మరుసటి రోజు ఉదయం వరకు పొదిల ప్రసాద్ బ్లాక్‌లో ఈ ఇంజెక్షన్లు చేస్తారని తెలిపారు. చికిత్స కోసం వచ్చే బాధితుల సంఖ్య రోజుకు 50 నుంచి 100గా ఉండటంతో, ఏఆర్‌వీ ఇంజెక్షన్ల సేవలను 24 గంటలూ అందుబాట్లోకి తెచ్చినట్లు తెలిపారు.

కూటమి విజయానికి జనసైనికులు పాటుపడాలి

● శేకూరు మండల జనసేన అధ్యక్షుడు చెందు శ్రీరాములు

చేబ్రోలు, మే 9: కూటమి అభ్యర్థి విజయానికి ప్రతి జనసైనికుడు పాటుపడాలని శేకూరు మండల జనసేన అధ్యక్షుడు చెందు శ్రీరాములు అన్నారు. గురువారం చేబ్రోలు జనసేన అధ్యక్షుడు గట్టుపల్లి సుజిత్ ఆధ్వర్యంలో 20 వైసీపీ కుటుంబాలు జనసేనలో చేరాయి. పార్టీ కండువాలు కప్పి శ్రీరాములు ఆహ్వానించారు. కార్యక్రమంలో జనసేన నాయకుడు పానుగంటి శ్రీహరి, ముసల శ్రీనివాసరావు, వెంకటేశ్వరరావు, సోమన రమేష్, భూపతి శ్రీనివాసరావు, కుర్ర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



వైసీపీని వీడి జనసేనలో చేరుతున్న వారిని పార్టీ కండువాలతో ఆహ్వానిస్తున్న మనోహర్

కూటమి అభ్యర్థుల విజయానికి కృషిచేయండి

● నాదెండ్ల మనోహర్

తెనాలి రూరల్, మే 9: రాబోయే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని జనసేన పీఏసీ చైర్మన్, కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్ అన్నారు. గురువారం పట్టణంలోని జనసేన పార్టీ కార్యాలయంలో మండలంలోని ఖాజీపేటకు చెందిన వైసీపీ నాయకులు సుంకర శ్రీనివాస్ వారి మిత్రబృందం ఆ పార్టీని వీడి మనోహర్ సమక్షంలో జనసేనలో చేశారు. ఈ సందర్భంగా వారిని నాదెండ్ల మనోహర్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ఉమ్మడి పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



రామలింగేశ్వరపేటలో గోడలపై అంటించిన వైసీపీ స్టిక్కర్లు

ఎన్నికల కోడ్‌కు భిన్నంగా వైసీపీ స్టిక్కర్లు



గోడలపై అంటించిన స్టిక్కర్లను చూపుతున్న టీడీపీ నాయకులు

తెనాలి అర్బన్, మే 9: పట్టణంలో ఎన్నికల కోడ్ అమలులో ఉండగానే వైసీపీ నాయకులు పార్టీ స్టిక్కర్లను ఇళ్ల గోడలపై అంటిస్తున్నారు. రెండు రోజులుగా పట్టణంలోని పలు ప్రాంతాల్లో జగన్ బొమ్మతో ఉన్న పార్టీ సింబల్, సిద్ధం పేరిట రూపొందించిన స్టిక్కర్లను ఇళ్ల గోడలపై అంటించారు. దీనిపై పలువురు టీడీపీ నాయకులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఎలక్షన్ కోడ్ అమలులో ఉందా లేదా అని ప్రశ్నిస్తున్నారు. తాము కూడా పార్టీ స్టిక్కర్లు, జెండాలను ఇళ్లపై వేసుకోవచ్చా అంటూ ప్రశ్నిస్తున్నారు. ఎన్నికల అధికారులు సత్వరమే స్పందించాలని కోరుతున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీడీవో రత్న జ్యోతి

గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు

● ఎంపీడీవో రత్నజ్యోతి

పొన్నూరు టౌన్, మే 9: వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో రత్నజ్యోతి ఆదేశించారు. గురువారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పద్మలీల అధ్యక్షతన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలు శాఖల పనీతీరుపై సమీక్షించారు. గ్రామాలో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరికీ అండగా ఉంటా

టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల



నరేంద్ర సమక్షంలో టీడీపీలో చేరిన నంబూరు వాసులు

పెదకాకాని, మే 9: నియోజకవర్గంలో ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటానని టీడీపీ, బీజేపీ, జనసేన కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ అన్నారు. గురువారం నంబూరు గ్రామ మాజీ సర్పంచ్ షేక్ ఖాశింబీ తన అనుచరులతో కలసి వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ధూళిపాళ్ల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అన్నివర్గాల అభ్యున్నతి కోరుకుంటుందని స్పష్టం చేశారు. నంబూరు మాజీ సర్పంచ్ మాట్లాడుతూ మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో కూటమి అభ్యర్థులే గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పని చేయాలని సూచించారు. టీడీపీ అభ్యర్థి ధూళిపాళ్ల నరేంద్రకుమార్ భారీ మెజార్టీతో గెలుపొందాలని ఆకాంక్షించారు. వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరిన వారిలో షేక్ జానీబాషా(దండీ బాబు), షేక్ ఖాజా, షేక్ ఇస్మాయిల్, షేక్ జాకీర్, షేక్ మహబూబ్ సుభాని, కోటిరెడ్డి, నవీన్, రాకేష్, తేజ, కఠారి గోపి తదితరులు ఉన్నారు.

ముస్లింలు జగన్మాయలో పడొద్దు

పొన్నూరు టౌన్, మే 9: ముస్లింలు జగన్మాయలో పడొద్దని టీడీపీ ముస్లిం నాయకులు, కార్యకర్తలు పిలుపు నిచ్చారు. పట్టణంలోని 29వ వార్డులో ముస్లిం మైనార్టీ నాయకులు గురువారం ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ ప్రభుత్వంలో ముస్లింలకు జరిగిన అన్యాయాన్ని తెలియజెప్పటమే కాకుండా ముస్లింలపై జరిగిన దాడులను గుర్తుచేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ముస్లింలు, బీసీలకు జరిగే లబ్ధి గురించి వివరించారు. బాబు ష్యూరిటీ, భవిష్యత్తు గ్యారంటీ సూపర్ 6 మేనిఫెస్టోతో కలిగే లబ్ధిని వివరించారు. సైకిల్ గుర్తుపై ఓటువేసి ఎంపీగా పెమ్మసాని చంద్రశేఖర్‌ను, ఎమ్మెల్యేగా ధూళిపాళ్ళ నరేంద్ర కుమార్‌ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీడీపీ ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ సుల్తాన్, షేక్ వాహిదుల్లా, షేక్ మౌలాలి తదితరులతో పాటు బీసీ నాయకులు కొండిబోయిన బ్రహ్మయ్య, పోలిబోయిన ఏడుకొండలు, అడపా శ్రీను, కస్తూరి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల భవిష్యత్తు కోసం కూటమిని గెలిపించాలి

● టీడీపీ నాయకుడు కొర్రపాటి సురేష్

పొన్నూరు టౌన్, మే 9: ప్రజలు తమ భవిష్యత్తు కోసం కూటమి ప్రభుత్వాన్ని గెలిపించాలని టీడీపీ నాయకుడు కొర్రపాటి సురేష్ కోరారు. గురువారం పట్టణ టీడీపీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సురేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసిన ఘనత జగన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. ప్రజల భవిష్యత్తును జగన్‌రెడ్డి నాశనం చేశారని ఆరోపించారు. అమరావతి నిర్మాణం ద్వారా ఐదు కోట్ల ఆంధ్రుల భవిష్యత్తు కోసం చంద్రబాబు పాటుపడ్డారన్నారు. అయితే రాజధాని లేకుండా చేయటం ద్వారా ప్రజలకు వైసీపీ ద్రోహం చేసిందని ఆరోపించారు. ప్రతి ఒక్కరూ తమ భవిష్యత్తు కోసం, తమ బిడ్డల భవిష్యత్తు కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కొర్రపాటి సురేష్ కోరారు. సమావేశంలో టీడీపీ నాయకులు పఠాన్ అహ్మద్‌ఖాన్, పిన్నమనేని వెంకటేశ్వర్లు, లక్ష్మీనారాయణ చౌదరి పాల్గొన్నారు.



29వ వార్డులో ఇంటింటి ప్రచారం చేస్తున్న టీడీపీ ముస్లిం నాయకులు

తెనాలి అభివృద్ధికి నాదెండ్ల, పెమ్మసానిని గెలిపించండి

● టీడీపీ నాయకులు, గణేష్ యూత్ కన్వీనర్ మురళి



ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న టీడీపీ నాయకులు వీరవల్లి మురళి, ఉపసర్పంచ్ నాగభూషణం, రవినాయక్ తదితరులు

తెనాలి, మారీసుపేట మే 9: తెనాలి పట్టణ అభివృద్ధి, సంక్షేమం కోసం రానున్న ఎన్నికలలో టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి అభ్యర్థులు నాదెండ్ల, పెమ్మసానిని గెలిపించాలని టీడీపీ నాయకులు, గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి కోరారు. పట్టణంలోని 29వ వార్డులో గురువారం టీడీపీ నాయకులు, గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి, అంగకుదురు గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం ఆధ్వర్యంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారాన్ని ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాను చూపుతూ ఉమ్మడి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా గణేష్ యూత్ కన్వీనర్ వీరవల్లి మురళి మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారం చేపట్టిన జగన్‌మోహనరెడ్డి నవరత్నాలు పేరుతో అవినీతికి తెరలేపారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్టును పూర్తిచేయక రైతన్న వెన్నువిరిచారని ఆవేదన వ్యక్తం చేశారు. అమరావతే రాజధాని అని చెప్పి అధికారం చేపట్టిన వెంటనే మూడు రాజధానులని మూడు ముక్కలాటకు తెరలేపారన్నారు. ఈ ఐదేళ్లలో వైసీపీ ప్రభుత్వం రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిందని యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు, రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమ బాట పట్టాలన్నా, సంపద సృష్టించాలన్న దూరదృష్టి ఉన్న ఒక్క చంద్రబాబునాయుడుకే సాధ్యమన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో తెనాలి ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్‌కి గాజు గ్లాసు గుర్తుపైన, ఎంపీ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్‌కి సైకిల్ గుర్తుపై ఓటు వేసి గెలిపించుకుందామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో అంగలకుదురు గ్రామ ఉపసర్పంచ్ కనగాల నాగభూషణం, రమావత్ రవినాయక్, శంకర్ నాయక్, మహేష్‌నాయక్, కుంచాల నారాయణ, అనీల్, సురేష్, భాస్కర్, అయ్యప్ప, హనుమంత్, ఉమ్మడి పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

కూటమి అభ్యర్థులను గెలిపించండి

తెనాలి, మారీసుపేట మే 9: రానున్న ఎన్నికలలో గ్రామాభివృద్ధి కోసం టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి అభ్యర్థులను గెలిపించాలని గ్రామ టీడీపీ అధ్యక్షుడు బుల్లా రమేష్ అన్నారు. మండల పరిధిలోని కంచర్లపాలెంలో గురువారం టీడీపీ గ్రామాధ్యక్షుడు బుల్లా రమేష్ అధ్వర్యంలో కూటమి అభ్యర్థుల గెలుపు కోసం ఎన్నికల ప్రచారం చేశారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాలెట్ నమూనాను చూపుతూ కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి, బలహీనవర్గాల సంక్షేమం ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో ఎమ్మెల్యే అభ్యర్థి నాదెండ్ల మనోహర్, ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో మాజీఎంపీపీ కొత్త లక్ష్మితులసి, సత్యబాబు, బొల్లినేని బ్రదర్స్, నన్నపనేని సహజ, జయశ్రీ, రాజా, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కంచర్లపాలెంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్న టీడీపీ శ్రేణులు